రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్

వార్త



# 22ఎ భూముల నిషేధిత జాబితాను వ్యతిరేకిస్తూ ధర్నా

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబరు 16, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం వెంటనే 22ఎ భూముల సమస్యను పరిష్కరించాలని తెలంగాణ టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు బక్కని నర్సింహ్మ, అరవింద్‌కుమార్‌గౌడ్‌లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ వద్ద జిల్లా టిడిపి నాయకుల ఆధ్వర్యంలో ప్రభుత్వం తెచ్చిన 22ఎ భూముల నిషేధిత జాబితాను వ్యతిరేకిస్తూ టిడిపి నాయకులు ధర్నా నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర టిడిపి పార్టీ పిలుపు మేరకు మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ వద్ద టిడిపి నాయకులు ధర్నా చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు బక్కని నర్సింహ్మ, అరవింద్‌కుమార్‌గౌడ్‌లు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకవచ్చిన 22ఎ మీద



మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ వద్ద తెలంగాణ టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు, పార్టీ నాయకులు 22ఎను వ్యతిరేకిస్తూ ధర్నా చేసిన దృశ్యం

ఏవైతే భూములు నిషేధిత జాబితాలో ఉన్నాయో వాటిని సత్వరమే పరిశీలించి ప్రభుత్వం పరిష్కరించాలని డిమాండ్ చేశారు. 22ఎ నిషేధిత జాబితా భూములను పరిశీలించి వాటిని పరిష్కరించటానికి ప్రభుత్వం తగు చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. ఆ తరువాత జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డికి కలెక్టరేట్‌లో టిడిపి నాయకులు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు మల్కాజ్‌గిరి పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు కందికంటి అశోక్‌గౌడ్, మేడ్చల్ నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జి సుంకర వెంకటేశ, మల్కాజ్‌గిరి అడ్‌హక్ కమిటీ సభ్యులు కరణం గోపి, చంద్రశేఖర్, రామకృష్ణ, తెలుగుయువత ప్రధాన కార్యదర్శి నరేశ్‌ముదిరాజ్, టిడిపి నాయకులు నామాల సురేశ్, వెంకట రమణ, కృష్ణారావు, కొండ జంగారెడ్డి, నాగరాజు,టి.శంకర్, రాములుయాదవ్, ఆశాద్రింతు, ఉమాశంకర్‌గౌడ్, కోటేశ్వర్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

# గణపయ్యకు కలెక్టర్ పూజలు



వినాయకుడి పూజలో పాల్గొన్న కలెక్టర్ దీపక్ తివారి

**వికారాబాద్, ప్రభాతవార్త:** వినాయక చవితి పండుగ సందర్భంగా కలెక్టర్ కార్యాలయ ఆవరణలో ప్రతిష్టించిన వినాయకుడికి బుధవారం జిల్లా కలెక్టర్ దీపక్ తివారి ప్రత్యేక పూజలు చేశారు.జిల్లా కలెక్టర్,అదనపు కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, రెవిన్యూ కలెక్టర్ వెంకటాచారి లతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వినాయకునికి పంచామృత అభిషేకం, ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించి, ప్రజలందరికీ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు, శాంతి, సౌభాగ్యాలు కలగాలని ఆకాంక్షి ంచారు. వినాయక ఉత్సవాలను ప్రజలు భక్తిశ్రద్ధలతో, ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని, పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యతనిస్తూ మట్టి వినాయక విగ్రహాలను వినియోగించి నిమజ్జన సమయంలో ఎలాంటి పొరపాట్లు జరుగకుండా తగు జాగ్రత్త లు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ స్వర్ణలత తదితరులు పాల్గొన్నారు.

# మిత్రానగర్‌లో పట్టపగలు దొంగల భీభత్సం

**-10 తులాల బంగారం,రూ.3 లక్షలు చోరీ**

**-పోలీసులకు సవాల్‌గా మారుతున్న వరుస దొంగతనాలు**

**యాలాల సెప్టెంబరు 16,ప్రభాతవార్త :** యాలాల పోలీస్ స్టేషన్ పరిధిలో జరుతున్న వరుస దొంగతనాలు పోలీసులకు సవాల్‌గా మారుతున్నాయి.తాళం వేసి ఉన్న ఇండ్లను టార్గెట్ చేస్తున్న దొంగలు పట్ట పగలే చోరీలకు పాల్పడడంతో ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారు.ఒక్క నెల రోజుల వ్యవధిలోనే యాలాల పిఎస్ పరిధిలో మూడు నాలుగు ఇండ్లల్లో దొంగలు పడడం,భారిగా నగలు,నగదును దోచుకోవడంతో ప్రజలు దిక్కు తోచని పరిస్థితి ఎదుర్కొంటున్నారు.రాత్రి వేళల్లోనే కాదు...పట్ట పగలే ఇళ్లల్లో చొరబడుతున్న దొంగలు దర్జాగా దోపిడీలకు పాల్పడడం పోలీసులకు సవాల్‌గా మారగా,ప్రజలకు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాయి.తాజాగా యాలాల పోలీస్ స్టేషన్ పరిధిలోని మిత్రా నగర్‌లో బుదవారం పట్ట పగలు ఓ ఇంట్లో చొరబడిన దోపిడి దొంగలు 10 తులాల బంగారం,రూ.3 లక్షలు దోపిడికి గురికావడం కలకరం రేపింది.యాలాల ఎస్ఐ



విఠల్‌రెడ్డి తెలిపిన కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి..మండల పరిధిలోని మిత్రానగర్‌లో ఉంటున్న అయ్యన్న అనే వ్యక్తి టీ స్టాల్ నడుపుకుంటున్నాడు.బుధవారం ఉదయం 11 గంటల ప్రాంతంలో తన ఇంటికి తాళం వేసి టీ స్టాల్‌కు వెళ్లాడు.అక్కడ ఉన్న తన భార్యను ఇంటికి పంపించాడు.అప్పటిలోపే ఇంట్లో ఎవరూ లేరని గమనించిన గుర్తు తెలియని దొంగలు(వ్యక్తులు) ఇంటి తాళాన్ని పగులగొట్టి చొరబడ్డారు.ఇంట్లోని భీరువాను ద్వంసం చేసిన దొంగలు అందులో ఉన్న బంగారం,నగదును అపహరించుకుపోయారని ఎస్ఐ తెలిపారు.టీ స్టాల్ నుంచి ఇంటికి వచ్చే సమయంలోనే దొంగలు తాళం పగలగొట్టి ఇంట్లోకి చొరబడ్డారని బాధితులు తెలిపారు.ఇంటి తలుపులు తెరుచుకోవడం గమనించి ఇంట్లోకి వెళ్లి చూడగా బీరువా తెరుచుకొని,వస్తువులు చిందరవందరగా పడి ఉన్నాయని తెలిపారు.బీరువాలో ఉన్న 10 తులాల బంగారం,3లక్షల నగదు నగదు,సొత్తు చోరీకి గురయ్యిందని వారు పోలీసులకు సమాచారం అందించారు.రూ.3లక్షల నగదు తమ కూతురు ఫీజు చెల్లించేందుకు దాచుకోగా దొంగల పాలయ్యాయని బాధితులు కన్నీరు మున్నీరయ్యారు.సమాచాం తెలుసుకున్న గ్రామీణ సిఐ ప్రవీణ్‌కుమార్,ఎస్ఐలు ఘటనా స్థలికి చేరుకొని విచారణ చేపట్టారు.బాధితుల పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ విఠల్‌రెడ్డి తెలిపారు.



**జవహార్‌నగర్ డంపింగ్‌యార్డు**

# కలుషిత జలాలతో కష్టాలు

**-వాగులో కాలుష్యపు నీటిపై బిజెపి ఆందోళన**

**ఘట్‌కేసర్, సెప్టెంబరు 16, ప్రభాతవార్త:** జవహర్‌నగర్ కాలుష్యంపై ప్రభుత్వం మత్తు నిద్ర వీడి వెంటనే స్పందించాలని బిజెపి రాష్ట్రకార్యవర్గసభ్యులు-ఘట్‌కేసర్ మాజీ ఎంపిపి ఏనుగు సుదర్శన్‌రెడ్డి డిమాండ్ చేశారు. మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా ప్రజలు ప్రభుత్వానికి ఓట్లు వేయడానికేనా..? హైదరాబాద్ నగర చెత్తను మాత్రం మా ప్రాంతానికి తరలించి, ప్రజల ఆరోగ్యం, రైతుల జీవనోపాధి దెబ్బతింటున్నా పట్టించుకోకపోవడం దారుణమని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఘట్‌కేసర్ డివిజన్ బైపాస్ రహదారి వంతెన వద్ద ఎరుమల్లెవాగులో డంపింగ్‌యార్డు నుంచి వస్తున్న ఎరుపు రంగు కలుషిత జలాలను బుధవారం బిజెపి నాయకులు పరిశీలలించారు. జవహర్‌నగర్ డంపింగ్‌యార్డ్, చర్లపల్లి పారిశ్రామిక ప్రాంతాల నుంచి వస్తున్న కాలుష్యంపై ప్రజల్లో తీవ్ర ఆందోళన ఉందని, దమ్మాయిగూడ, నాగారం, కీసర, ఘట్‌కేసర్, ఎదులాబాద్ ప్రాంతాల్లో నీరు, గాలి, మట్టి కాలుష్యంపై ప్రభుత్వం తక్షణమే శాస్త్రీయ పరీక్షలు నిర్వహించి వాస్తవాలను ప్రజల ముందుంచాలని డిమాండ్ చేశారు. కాలుష్య నియంత్రణ మండలి అధికారులు కేవలం కార్యాలయాల్లో కూర్చోవడం కాదు క్షేత్రస్థాయికి వచ్చి నీరు, గాలి, మట్టి, పంటలు, పాలు, చేపల నమూనాలను పరీక్షించి నివేదికను ప్రజలకు బహిర్గతం చేయాలని పేర్కొన్నారు. రైతులు పంట నష్టపోతున్నారని, చెరువుల్లో చేపలు మృత్యువాత పడుతున్నాయని మత్స్యకారులు వాపోతున్నారని, పాడిపశువులు, కూరగాయలు, నీటి నాణ్యతపై ప్రజల్లో ఆందోళన నెలకొందని తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే మల్లారెడ్డి ప్రజల సమస్యలపై స్పష్టమైన సమాధానం చెప్పాలని మాటలు కాదు ప్రజలకు కావాల్సింది పరిష్కారమని, ముఖ్యమంత్రి కూడా మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లాను కేవలం రాజకీయ అవసరాల కోసం కాకుండా, ఇక్కడ నివసించే లక్షలాది ప్రజల జీవితాలను దృష్టిలో పెట్టుకుని అభివృద్ధి చేయాలని డిమాండ్ చేశారు. రైతులు, మత్స్యకారులు, మహిళలు, యువత, ప్రజాసంఘాలు, అన్ని వర్గాల ప్రజలను కలుపుకుని ఎదులాబాద్ నుంచి జవహర్‌నగర్ డంపింగ్‌యార్డ్ వరకు పాదయాత్ర చేపట్టి ప్రభుత్వంపై ప్రజా ఒత్తిడి తీసుకొస్తామని సుదర్శన్‌రెడ్డి స్పష్టం చేశారు. ప్రజల సహనాన్ని పరీక్షించొద్దని విషపు నీటిపై వెంటనే సమగ్ర విచారణ జరిపి కాలుష్యానికి అడ్డుకట్ట వేయాలన్నారు. ప్రజల ఆరోగ్యానికి ప్రభుత్వం బాధ్యత వహించాలని ప్రజల ప్రాణాల కంటే రాజకీయాలు గొప్పవి కావని ఆయన స్పష్టం చేశారు. ఈకార్యక్రమంలో జిల్లా మీడియా కన్వీనర్ చలువాది ప్రవీణ్ రావు, ఘట్‌కేసర్ డివిజన్ అధ్యక్షులు కొమ్మిడి మహిపాల్‌రెడ్డి, నాయకులు రాజేష్, శ్రీశైలం, మల్లేష్ ముదిరాజ్, సుధాకర్, వెంకటేశ్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



# ఆకట్టుకున్న కూచిపూడి నృత్యప్రదర్శన

**ఘట్‌కేసర్, సెప్టెంబరు 16, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ డివిజన్ లాల్‌బహదూర్ స్మారక యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయక మండపం వద్ద నిర్వహించిన కూచిపూడి నృత్యప్రదర్శన ఆహుతులను ఆకట్టుకుంది. గణేశ్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మండపం ఆవరణలో ఎన్ఎఫ్‌సీనగర్ శ్రీవాసవి డాన్స్ అకాడమీ వారితో కూచిపూడి నాట్య ప్రదర్శన నిర్వహించారు. చిన్నారి కళాకారులు చేసిన నాట్య ప్రదర్శన పలువురిని ఎంతగానో ఆకట్టుకున్నది. యూత్ నిర్వహకులు నృత్యకారులను శాలువాలతో సత్కరించి జ్ఞాపికలు, బహుమతులను ప్రధానం చేశారు. గణేశ్ ఉత్సవాలలో సంస్కృతి, సాంప్రదాయాలను చాటే భక్తి, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలని లాల్‌బహదూర్ స్మారక యువజన సంఘం ప్రధాన కార్యదర్శి బచ్చు నగేశ్‌కుమార్ గుప్తా తెలిపారు. ఈకార్యక్రమంలో సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ దీకొండ రఘు, సంయుక్త కార్యదర్శి కోవ రాంమోహన్, సలహాదారులు-మాజీ ఎంపిటిసి మేకల నర్సింగరావు, ఆర్గనైజింగ్ కార్యదర్శి చేపూరి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

**రైతులకు రుణాలువ్వకుంటే**

# సొసైటి ఎలా అభివృద్ధి చెందుతుంది

**-- మేనేజర్ తీరుపై చైర్మన్ ఆగ్రహం**

**-- సమస్య పరిష్కారం కాకుంటే రైతులతో కలిసి ధర్నాకు దిగుతాం**

**-- సమావేశం అనంతరం వైస్ చైర్మన్ రాజీనామా**

**బషీరాబాద్,సెప్టెంబర్16,ప్రభాతవార్త:** రైతులకు అవసరమైన సమయంలో రుణాలు అందించటమే సహకార సంఘాల ప్రధాన ఉద్ధేశమని,అలాంటి రుణాలు మంజూరును అడ్డుకుంటే చేస్తే సొసైటి ఎలాఅభివృద్ది చెందుతుందని నావంద్గి పిఎసియస్ చైర్మన్ వెంకట్ రాంరెడ్డి అన్నారు.యాలాల మండలం లక్ష్మీనారాయణపూర్ సహకార సంఘం బ్యాంక్ మేనేజర్ వ్యవహారశైలిపై ఆయన తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు.నావంద్గి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పాలకవర్గ సమావేశాన్ని చైర్మన్ వెంకట్ రాంరెడ్డి అధ్యక్షతన బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం కార్యకలాపాలు .రైతులకు అందుతున్న సేవలు,రుణాల వసూళ్ల తదితర అంశాలపై చర్చించారు.రైతులు తీసుకున్న పంట రుణాలు,బంగారు రుణాలను నిర్ణీత గడువులోగా చెల్లించేలా చూడాలని సిబ్బందికి సూచించారు.ఈ సమావేశంలో పాలకవర్గ సభ్యులు,బ్యాంకు సిబ్బంది ఉన్నారు.

**రుణాల మంజూరులో అడ్డంకులు**

నావంద్గి సహకారా సంఘం పరిధిలోని రైతులకు పంట రుణాలు,బంగారు రుణాల మంజూరు చేయటంలో లక్ష్మీనారాయణపూర్ సహకార సంఘం బ్యాంక్ మేనేజర్ వల్ల ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఆరోపించారు.ఎరువుల దుకాణాల యజమానులకు రుణాల మంజూరు విషయంలోనూ ఇబ్బందులకకు గురిచేస్తున్నట్లు పేర్కొన్నారు.సహకార బ్యాంకుల ద్వారా రైతులకు రుణాల సదుపాయం కల్పించాల్సి ఉండగా, రుణాల మంజూరులో ఇబ్బందులకు గురిచూసై సొసైటిల అభివృద్ది ఎలా సాధ్యమవుతుందని ప్రశ్నించారు.సొసైటి సిబ్బందికి జీతాల చెల్లింపులను సైతం అడ్డుకున్నారని తీవ్ర అసహనం వ్యక్తం చేశారు.

**రైతులతో కలిసి ఆందోళనకు దిగుతాం**

రైతుల సమస్యలను పరిష్కరించాల్సి బాద్యత సంబంధిత అధికారులపై ఉందని చైర్మన్ అన్నారు.మేనేజర్ వైఖరిలో మార్పు రాకపోతే బషీరాబాద్ మండల రైతులను సమీకరించి లక్ష్మీనారాయణపూర్ సహకారబ్యాంకు ఎదుట ధర్నా చేపడతామని హెచ్చరించారు.

**వైస్ చైర్మన్ రాజీనామా**

ఇదిలా ఉండగా పాలకవర్గ సమావేశం ముగిసిన అనంతరం పిఎసియస్ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్ తన పదవికి,సొసైటి సభ్యత్వానికి రాజీనామా చేశారు.ఈ మేరకు రాజీనామా పత్రాన్ని సిఈఓ వెంకటయ్యకుఅందజేశారు.ఈ సందర్భంగా అజయ్ ప్రసాద్ మాట్లాడుతూ తన రాజీనామాను పాలకవర్గ సభ్యులందరూ కలిసి అమోదించినట్లు తెలిపారు.

# ఉరివేసుకొని మహిళ ఆత్మహత్య

**ఘట్‌కేసర్, సెప్టెంబరు 16, ప్రభాతవార్త:** ఒంటరి తనం, అనారోగ్య సమస్యలతో ఓమహిళ ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన ఘట్కేసర్ పోలీస్‌స్టేషన్‌పరిధిలో చోటుచేసుకుంది. ఘట్‌కేసర్ డివిజన్ శివారెడ్డి గూడకు చెందిన తెండెల రాణి (29) మంగళవారం రాత్రి 8 గంటల సమయంలో తన ఇంట్లో చున్నితో సీలింగ్‌ఫ్యాన్‌కు ఉరివేసుకోగా స్థానికులు గమనించి జోడిమెట్లలోని సూర్య ఆసుపత్రికి తరలించగా వైద్యులు పరీక్షించి అప్పటికే మృతిచెందినట్లు నిర్ధారించారు. రాణికి 12 సంవత్సరాల క్రితం శ్రీనివాస్ అనేవ్యక్తితో వివాహం కాగా భార్యాభర్తల మధ్య గొడవల కారణంగా ఆమె గత సంవత్సరకాలంగా శివారెడ్డిగూడలో వేరుగా ఉంటుంది. ఆమె మానసిక, గుండె సంబంధిత వ్యాధులతో బాధపడుతుండటంతో మందులు వాడుతున్నది. దీంతో ఆమె ఆహారం సరిగాతీసుకోకపోవడం ఆరోగ్యం క్షీణించింది. ఈక్రమంలో జీవితంపై విరక్తి చెంది ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. ఈమేరకు మృతురాలి సోదరుడు ఇచ్చిన ఫిర్యాదుతో కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నామని ఘట్‌కేసర్ ఎస్ఐ షేక్‌హీనా తెలిపారు.

# సంక్షేమ పథకాలు అర్హులకు చేరేలా చూడండి



సమావేశంలో మాట్లాడుతున్న ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య

**వికారాబాద్, ప్రభాతవార్త:** ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ఎస్సీ,ఎస్టీ కుటుంబానికి చేరేలా అధికారులు కృషి చేయాలని ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య అన్నారు.బుధవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఎస్సీ, ఎస్టీ భూ సమస్యలు, అట్రాసిటీ కేసులు, ఆర్వోఆర్ అమలు, బ్యాక్ లాగ్ పోస్టులపై జిల్లా కలెక్టర్ దీపక్ తివారీ, కమిషన్ సభ్యులు రాంబాబు నాయక్, కే.లక్ష్మీ ్మ నారాయణలతో కలిసి ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ, ఎస్సీ, ఎస్టీల సమస్యల పట్ల అధికారులు మానవతా దృక్పథంతో పని చేయాలన్నారు. ప్రతి ఒక్కరి ఆత్మ గౌరవాన్ని కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. మున్సిపల్, గ్రామ పంచాయతీలలో అధికంగా ఎస్సీలు పారిశుద్ధ్య కార్మికులుగా పనిచేస్తున్నారని, వారికి తప్పనిసరిగా ఇన్సూరెన్స్ చేయించా లని సంబంధిత అధికారులను ఆదేశించారు. వివిధ శాఖల్లో ఖాళీగా ఉన్న పోస్టుల్లో కారుణ్య నియామకాలు చేపట్టాలని ఆయన తెలిపారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ శాఖల్లో ఎస్సీ, ఎస్టీ బ్యాక్ లాగ్ ఖాళీల వివరాలను సేకరించి వెంటనే పూరిం చేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఎస్సీ,ఎస్టీ జనాభా ప్రాతిపదికన వాటాలకు అనుగుణంగా నిధులు ఖర్చు చేయాలని అధికారులకు ఆదేశించారు. విదేశీ విద్యను అభ్యసించే వారిని ప్రోత్సహించేందుకు అధికారులు కృషి చేయాలి అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపులో కూడా అర్హులను గుర్తించి అందరికీ సహకరించాలని ఆయన సంబంధిత అధికారికి సూచించారు. ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను ఖచ్చితంగా ఖర్చు చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. నిధులను ఖర్చు చేయడంలో నిర్లక్ష ్యం వహిస్తే సహించేది లేదని ఆయన హెచ్చరించారు. విబిజి రామ్ జీ పథకం ద్వారా అంగన్వాడీ, మహిళా, గ్రామ పంచాయతీ, పాఠశాల భవనాలతో పాటు పాఠశాల ప్రహారీ నిర్మాణాలకు చర్యలు తీసుకోవాలని డీఆర్డీవో కు సూచించారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ నిరోధక చట్టం కింద నమోదైన కేసులను వేగంగా దర్యాప్తు చేసి బాధితులకు న్యాయం చేయాలని అన్నారు. ప్రతి కేసులో ఎఫ్ఐఆర్ నమోదు చేసి, బాధితులకు తక్షణ ఆర్థిక సహాయం అందించాలని, కేసుల విచారణలో జాప్యం జరగకూడదని పోలీస్ అధికారులకు సూచించారు. జిల్లాలో పౌర హక్కుల దినాన్ని తప్పని సరిగా నిర్వహించాలని చైర్మెన్ తెలిపారు.

పౌర హక్కుల దినోత్సవం సందర్భంగా పోలీసు, రెవెన్యూ అధికారులతో పాటు డీవీఎంసీ సభ్యులు తప్పని సరిగా హాజరు కావాలని ఆయన తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకొని వెళ్లి అర్హులైన ప్రతి ఒక్కరూ లబ్ధి పొందేలా ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. జిల్లా కలెక్టర్ దీపక్ తివారి మాట్లాడుతూ, జిల్లాలో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ బాధితులకు ఇవ్వాల్సిన నష్టపరిహారం, ఓవర్సీస్ స్కాలర్షిప్, కులాంతర వివాహాల ప్రోత్సాలకు సంబంధించి వివరాలను వెంటనే సంబంధిత అధికారులను ఆదేశించారు. పౌర హక్కుల దినోత్సవాల నిర్వహించి చట్టాలపై అవగాహన కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. నివేదికల ఆధారంగా నష్టపరిహారాలను అందిస్తున్నామని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ స్నేహమెహ్రా, అదనపు ఎస్పీ రాజేష్ మీనా, అదనపు కలెక్టర్ వెంకటాచారి, డీఆర్వో స్వర్ణలత, జడ్పి సీఈవో సుధీర్, డీఆర్డిఓ శ్రీనివాస్, ఆర్డీవోలు వాసుచంద్ర, అనిత, డివిఎంసి సభ్యులు పెంద్యాల అనంతయ్య, గోవింద్ నాయక్, దస్తప్ప, కిరణ్ రోనాల్డ్, మయూర్ తదితరులు పాల్గొన్నారు.

# లింగమూర్తుల వాగు వద్ద జెసిబిని అడ్డుకున్న రైతులు

**రెండు గ్రామాల సర్పంచులతో చర్చించిన రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు**

**నందిగామ, సెప్టెంబరు 16, ప్రభాతవార్త:** నందిగామ మండల కేంద్రం శివారులో లింగమూర్తుల వాగు మీదుగా అక్కమ్మ చెరువు ఫిడర్ ఛానెల్ పునరుద్దర పనులకు బుధవారం రెవెన్యూఇన్స్పర్ ,ఇరిగేషన్ ఎఇల సమక్షంలో సర్వే నిర్వహించి మార్కింగ్ చేశారు. అనంతరం జెసిబితో పనులు చేయడంకోసం సన్నాహాలు చేస్తుండగా మాకు ముందస్తు సమాచారం లేదని, పంటభూములు ఉన్నాయని పనులు చేయొద్దని రైతులు అధికారుల ముందు గోడు వెళ్ళబోసుకున్నారు. దీంతో అధికారులు పనులను నిలిపివేశారు. ఈ విషయమై జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి తదుపరి వారి సూచనల మేరకు చర్యలు తీసుకుంటామని ఇరిగేషన్ ఏఈ ఆదిత్య



లింగమూర్తుల వాగు వద్ద జెసిబిని అడ్డుకున్న రైతులు

తెలిపారు.

సర్వే వద్ద నందిగామ సర్పంచ్ కొమ్ము కృష్ణ, అప్పారెడ్డి గూడ సర్పంచ్ మల్లేష్ , ఉప సర్పంచ్ సి ప్రభాకర్, నందిగామ సింగిల్ విండో చైర్మన్ కుందారం వెంకట్ రెడ్డి,రైతులు తదితరులు ఉన్నారు.

# కార్మికుల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం నిర్లక్ష్యం

**..ఎన్నికల ముందు మెనిఫెస్టోలో తెలిపి సమస్యలు మరిచిన ప్రభుత్వం**

**..మేడ్చల్ జిల్లా సిఐటియు కార్యదర్శి ఏ.అశోక్**

**..కలెక్టరేట్ వద్ద జరిగిన సిఐటియు, కార్మికుల ధర్నా**

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబరు 16,ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం కార్మికుల సమస్యలను పరిష్కరించటంలో నిర్లక్ష్యం చేస్తుందని, ఎన్నికల ముందు మెనిఫెస్టోలో తెలిపిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం మరిచిందని మేడ్చల్ జిల్లా సిఐటియు కార్యదర్శి ఏ.అశోక్ విమర్శించారు. బుధవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ వద్ద సిఐటియు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా ఉపాధ్యక్షులు ఎన్.శ్రీనివాస్ అధ్యక్షతన సిఐటియు నాయకులు, కార్మికులు ధర్నా చేశారు. ఈ సందర్భంగా జిల్లా సిఐటియు కార్యదర్శి ఏ అశోక్ మాట్లాడుతూ రాష్ట్రంలో నిర్బంధ పాలన కొనసాగుతుందని, కార్మికులకు పోరాటాలు చేసే రాజ్యాంగ హక్కులను ఉల్లంఘిస్తున్నట్లు, ప్రభుత్వ విధానాలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. గత అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ కార్మిక వర్గానికి పలు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చాక అమలు చేస్తామని తెలిపి కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజులు పూర్తి చేసుకున్నా కార్మికుల సమస్యలను మాత్రం ప్రభుత్వం పట్టించుకోవటం లేదని ఆయన ఆరోపించారు. పలు జిల్లాల్లో ధర్నాలు చేయటానికి కూడ అనుమతిలు ఇవ్వకపోవటం పోరాటాలు చేస్తున్న వారిని నిర్బంధాలను చేపట్టటం దారుణమని ఆయన విమర్శించారు. ప్రభుత్వం వెంటనే కార్మికుల సమస్యలను పరిష్కరించాలని అశోక్ డిమాండ్ చేశారు. జిల్లా సిఐటియు ఉపాధ్యక్షులు ఎన్.శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ నెలలో 8,9తేదీల్లో అంగన్‌వాడి, ఆశవర్కర్ల సంఘాలు ఛలో హైదరాబాద్ పిలుపు నిస్తే కాంగ్రెస్ ప్రభుత్వం భగ్నం చేయటానికి పడరాని పాట్లు పడిందని ఎద్దేవా చేశారు. అక్రమంగా ముందస్తుగ నాయకులను అరెస్ట్ చేసిందని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారంటీలను కూడ సక్రమంగా పూర్తిగ అమలు చేయటం లేదన్నారు. జిల్లాలో మున్సిపల్ కార్మికుల వేతనాల నుంచి కట్ చేసి ఫిఎఫ్ డబ్బులు జమచేయాలని, వేతనాలు కూడ సకాలంలో ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి కె.ఉన్నికృష్ణ, మండలాల సిఐటియు నాయకులు ఎం.కిష్టప్ప, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు ప్రశాంత్, రమేశ్, కలమ్మ, సుగుణ, నరసింహ్మ, ఆరోగ్యం, మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు.



మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ వద్ద సిఐటియు నాయకులు, కార్మికులు ధర్నా చేసిన దృశ్యం




# అభివృద్దిపనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలి

**కొడంగల్,సెప్టెంబరు 16,ప్రభాతవార్త:** కొడంగల్ మున్సిపాలిటీ పరిధిలో కొనసాగుతున్న అభివృద్ది పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ త్వరితగతిన పూర్తి చేయాలని మున్సిపల్ చైర్మేన్ నందారం ప్రశాంత్ అన్నారు.కొడంగల్ మున్సిపాలిటీ పరిధిలో కొనసాగుతున్న అభివృద్ధి పనులను బుధవారం ఆయన పరిశీలించారు.అనంతరం హైద్రాబాద్,సేడంరోడ్డు, మహబుబ్‌నగర్, తాండూర్ రోడ్డు నాలుగు వైపులా స్వాగత ఆర్చ్‌ల నిర్మాణం చేపట్టేందుకు సంభందిత అధికారులతో కలిసి ప్రతిపాదిత స్థలాలను పరిశీలించారు.ఈ సందర్భంగా స్వాగత ఆర్చ్‌ల నిర్మాణానికి అనువైన స్థలాలు,నిర్మాణానికి సంభందించిన అంశాలను అధికారులతో చర్చించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొడంగల్ పట్టణ అభివృద్ధికి అవసరమైన మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇస్తామని అన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సొంత నియోజకవర్గం కాబట్టి జరుగుతున్న పనులు నాణ్యతతో పాటు అభివృద్ధి పథంపై ముందుకు కొనసాగుతామని ఈ సందర్భంగా పేర్కొన్నారు.

**జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాల నిర్మాణానికి రూ.16కోట్లు మంజూరీ :**

కొడంగల్ పట్టణంలోని జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాల భవన నిర్మాణానికి రూ.16కోట్లు నిధులు మంజూరైనట్లు మున్సిపల్ చైర్మేన్ నందారం ప్రశాంత్ తెలిపారు. ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేస్తు బుధవారం మున్సిపల్ కార్యాలయంలో మున్సిపలన చైర్మేన్ నందారం ప్రశాంత్‌ను ఎంఈఓ రాంరెడ్డి,ఉపాధ్యాయులు ఆనంద్‌రావు ,కరుణాకర్,ఏసురత్నం,ఎఫ్.నర్సిములు తదితరులు ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన భవనం నిర్మాణంతో విద్యార్థులకు మరింత మెరుగైన విద్యా వాతావరణం కల్పించేందుకు అవకాశం ఏర్పడుతుందన్నారు. అనంతరం మున్సిపాలిటీ పరిధిలోని పాతకొడంగల్ తండాలో నూతన ఇందిరమ్మ ఇళ్లను ప్రారంబించారు.ఈ కార్యక్రమంలో మున్సిపలన వైస్‌చైర్మేన్ శంకర్‌నాయక్,సర్పంచ్ భీములు ,మున్సిపల్ కౌన్సిలర్‌లు బత్తుల అనిత,కుశగారి రాజశేఖర్, లక్ష్మమ్మబుగ్గప్ప తదితరులు పాల్గొన్నారు.

## విలీనమా?.. విమోచనమా?.. ప్రజల పోరాటాన్ని మరిచిపోతారా!

**షాద్‌నగర్, సెప్టెంబరు 16, ప్రభాతవార్త :** సెప్టెంబర్ 17 పేరుతో చరిత్రను తమకు అనుకూలంగా మలుచుకుని రాజకీయ లబ్ధి పొందే ప్రయత్నాలను తిప్పికొట్టాలని కార్మిక సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ పినపాక ప్రభాకర్ అన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటాన్ని హిందూ–ముస్లిం ఘర్షణగా చిత్రీకరించడం చరిత్రను వక్రీకరించడమేనని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ నేలపై జరిగిన పోరాటం మతాల మధ్య యుద్ధం కాదని, భూస్వామ్య దోపిడీ, వెట్టిచాకిరి, అధిక పన్నులు, సామాజిక అణచివేతకు వ్యతిరేకంగా సాగిన రైతాంగ పోరాటమని ప్రభాకర్ అన్నారు. 1946లో ప్రారంభమైన తెలంగాణ తిరుగుబాటుకు కమ్యూనిస్టు ఉద్యమం నాయకత్వం వహించినట్లు చారిత్రక ఆధారాలు పేర్కొంటున్నాయని తెలిపారు. "నిజాం ముస్లిం పాలకుడని చెప్పి మొత్తం పోరాటాన్ని మతపరమైన రంగులోకి నెట్టడం ఎందుకు? నిజాం వ్యతిరేక పోరాటంలో ముస్లింలు కూడా అమరులయ్యారు. అదే సమయంలో నిజాం పాలనకు మద్దతుగా ఉన్న భూస్వాముల్లో హిందువులు కూడా ఉన్నారు. కాబట్టి ఇది హిందూ–ముస్లిం పోరాటం అని చెప్పడం చరిత్రను చీల్చి చూపించడమే" అని ఆయన అన్నారు. తెలంగాణ రైతాంగ పోరాటంలో దొడ్డి కొమురయ్య, షేక్ బందగీ, షోయబుల్లాఖాన్, చాకలి ఐలమ్మ వంటి అనేక మంది పోరాట యోధులు ప్రజల కోసం పోరాడారని ప్రభాకర్ గుర్తుచేశారు. భూమి, గౌరవం, వెట్టిచాకిరి నిర్మూలన కోసం సాగిన ఆ పోరాటాన్ని కేవలం సెప్టెంబర్ 17న జరిగిన సైనిక చర్యకు పరిమితం చేయడం తగదన్నారు. 1948 సెప్టెంబర్‌లో భారత సైన్యం చేపట్టిన ఆపరేషన్ పోలో అనంతరం హైదరాబాద్ భారత యూనియన్‌లో చేరిన విషయం చరిత్రలో నమోదై ఉందని, అయితే దానికి ముందు తెలంగాణలో సాగిన రైతాంగ సాయుధ పోరాటాన్ని విస్మరించకూడదని ఆయన అన్నారు. ఆపరేషన్ పోలో సెప్టెంబర్ 13న ప్రారంభమై సెప్టెంబర్ 17న నిజాం కాల్పుల విరమణ ప్రకటించడంతో ప్రధాన సైనిక ప్రతిఘటన ముగిసిందని చారిత్రక రికార్డులు పేర్కొంటున్నాయి."సెప్టెంబర్ 17న ఒక్కరోజులోనే తెలంగాణ చరిత్ర మొదలైనట్లు మాట్లాడుతున్నారు. కానీ అంతకుముందు సంవత్సరాల తరబడి రైతులు, కూలీలు, పేదలు చేసిన పోరాటం ఏమైంది? వేలాది మంది ప్రాణత్యాగాలు ఏమయ్యాయి? భూమి కోసం జరిగిన పోరాటం ఏమైంది?" అని ప్రభాకర్ ప్రశ్నించారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారసత్వాన్ని కాపాడుకుంటాం. మతతత్వ రాజకీయాల కోసం చరిత్రను వక్రీకరిస్తే ప్రజల ముందు నిలదీస్తాం. సెప్టెంబర్ 17ను రాజకీయ ఆయుధంగా మార్చొద్దు" అని పినపాక ప్రభాకర్ అన్నారు.

### పారదర్శకంగా నూతన పింఛను లబ్ధిదారుల ఎంపిక

స్థానిక విచారణ అధికారి ప్రణీత్ కుమార్...

**మోమిన్‌పేట్, సెప్టెంబర్ 16. ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా మంజూరు చేయనున్న పెంక్షన్లు పారదర్శకంగా ఇవ్వడం జరుగుతుందని పర్యవేక్షణ అధికారి పీఆర్ఏఇ ప్రణీత్ కుమార్ తెలిపారు. బుధవారం మండల పరిధిలోని వెల్చాల్, మొరంగపల్లి, టేకులపల్లి గ్రామాలలో లబ్దీదారుల ఇంటింటికి వెళ్లి పూర్తి వివరాలు సేకరించి, పెంక్షన్ కొరకు దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరిని కలిసి ఆన్ లైన్ ద్వారా సమర్పించుకున్న దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించారు. ఇట్టి సమగ్ర విచారణలో ఎలాంటి అవకతవకలకు తావులేకుండా సజావుగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ప్రస్తుతం వితంతువులు, డయాలసిస్ వ్యాధిగ్రస్తులు, ఒంటరి మహిళలు, దివ్యాంగులకు నూతన పెంక్షన్ మంజూరు చేయడం జరుగుతుందని ఆయన అన్నారు. ఆయనతో పాటు ఆయా గ్రామాల పంచాయతి కార్యదర్శులు వెంకటేశ్వర్ రెడ్డి, రాణి, మాధవి, కారోబార్లు నర్సింలు, మొల్లయ్య, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాభివృద్ధికి కృషి

**షాబాద్, సెప్టెంబరు 16, ప్రభాతవార్త :** గ్రామాభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని చందన్వెళ్లి గ్రామ సర్పంచ్ చేవెళ్ల నవనీతస్వామి అన్నారు. బుధవారం మండల పరిధిలోని చందన్వెల్లిలో రూ.12 లక్షలతో అండర్ డ్రైనేజీ పనులను ప్రారంభిం చారు. ఈ సందర్భంగా ఆమే మాట్లాడుతూ... గ్రామంలో ఎన్నో రోజులుగా ఉన్నటువంటి మురికి కాల్వ వ్యవస్థను ప్రజల ఆరోగ్య పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని అండర్ డ్రైనేజీ పనులను ప్రారంభించామన్నారు. గ్రామంలో మౌలిక వసతుల కల్పనకు తనవం తు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు శ్రీహరి, శ్రీకాంత్రెడ్డి మహేష్, సాయికిరణ్ గౌడ్, రమేష్, గ్రామస్తులు నరసింహారావు, గోపాల్, హనుమంతరావు, శ్రీనివాసరావు, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

### రహదారి అభివృద్ధి పనులు పూర్తి చేయండి

-హెచ్ఎండిఏ కమిషనర్‌కు ఎల్‌బిఎస్ యూత్ విజ్ఞప్తి

**ఘట్‌కేసర్, సెప్టెంబరు 16, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్‌లో చేపడుతున్న రహదారి వెడల్పు పనులు అసంపూర్తిగా ఉన్నాయని పూర్తి చేసేందుకు తగిన చర్యలు తీసుకోవాలని ఘట్‌కేసర్ లాల్‌బహదూర్‌స్మారక యువజన సంఘం సభ్యులు బుధవారం హెచ్ఎండిఏ కమిషనర్ సర్ఫరాజాహ్మద్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఘట్‌కేసర్ పట్టణంలో యంనంపేట్ చౌరస్తా నుంచి మాధవరెడ్డి వంతెన వరకు హెచ్ఆర్‌డిసిఎల్ ఫేజ్–3 కారిడార్ లింక్ రోడ్డు ప్యాకేజీ కింద చేపట్టిన రోడ్డు పనులు కాంట్రాక్టర్ నిర్లక్ష్యం కారణంగా మధ్యలోనే నిచిపోయాయని తెలిపారు. రైల్వేవంతెన, వంద అడుగుల రోడ్డు వెడల్పులో భాగంగా భూసేకరణ, భూనిర్వాసితులకు నష్టపరిహారం చెల్లింపు విషయంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుండటంతో ఆర్‌ఓబి, రోడ్ల పనులకు ఆటంకం కల్గుతుందని పేర్కొన్నారు. రోడ్డు వెడల్పు పనులు గత కొన్ని సంవత్సరాలుగా కాకపోవడంతో ఆర్‌టిసి బస్సులు, వాహనాల రాకపోకలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. ఇకనైనా ఆర్‌ఓబి, రోడ్డు అభివృద్ధి పనులు పూర్తయ్యేలా, అవసరమైన నిధులు విడుదల చేసేలా తగిన చర్యలు తీసుకోవాలని కమిషనర్‌ను అందజేసిన వినతిపత్రంలో కోరారు. ఈసందర్భంగా కమిషనర్‌ను శాలువాతో సన్మానించారు. ఎల్‌బిఎస్ యూత్ అధ్యక్షులు సి.బ్రహ్మం, సంఘం సలహాదారులు మారం లక్ష్మారెడ్డి, మేకల నర్సింగ్‌రావు, ప్రధానకార్యదర్శి బచ్చు నగేశ్ కుమార్ గుప్తాలు కమిషనర్‌ను కలిశారు.

# స్టేట్ ఫైనాన్స్ కమిషన్ నిధులు ప్రతినెలా విడుదల చేయాలి

**: మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్**


ప్రెస్‌క్లబ్‌లో మాట్లాడుతున్న మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్, సుర్వియాదయ్యగౌడ్

**హైదరాబాద్, సెప్టెంబరు 16,ప్రభాతవార్త:** గ్రామ పంచాయతీలకు ప్రతి నెల ఎస్ఎఫ్‌సి నిధులు విడుదల చేయాలని గ్రామా జనాభా లెక్కల ఆధారంగా నిధులు కేటా యించాలని మాజీ మంత్రి వి.శ్రీనివాస్‌గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈమేరకు బుధవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో తెలంగాణ సర్పంచుల సంఘం అధ్యక్షులు సుర్వీ యాదయ్యగౌడ్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. దీనికి శ్రీనివాస్‌గౌడ్ ముఖ్యఅతిధిగా హాజరై మాట్లాడుతూ గ్రామ పంచాయతీల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువస్తామని అన్నారు. గ్రామాల్లో అభివృద్ధి పనులు నిరంతరం కొనసాగాలంటే స్టేట్ ఫైనాన్స్ కమిషన్ ( ఎస్ఎ ఫ్‌సి) నిధులను గ్రామ పంచాయతీలకు ప్రతి నెలా విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. గ్రామాల జనాభా లెక్కల ఆధారంగా నిధులను కేటాయించి, స్థానిక అవసరాలకు అను గుణంగా అభివృద్ధి పనులు చేపట్టే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు.కేంద్ర ప్రభుత్వం నుంచి గ్రామ పంచాయ తీలకు వచ్చే ఆర్థిక సంఘం నిధులను రాష్ట్ర ప్రభుత్వం ఇతర అవసరాలకు మళ్లించకుండా, గ్రామాల అభివృద్ధి పనులకే సక్ర మంగా వినియోగించేలా చూడాలని కోరారు. ముఖ్యంగా వీధిలై ట్ల విద్యుత్ బిల్లుల వంటి ఇతర చెల్లింపులకు ఆ నిధులను వినియోగించకుండా స్పష్టమైన విధానం తీసుకురావాలని అన్నారు. అలాగే గ్రామ పంచాయతీలు వివిధ పన్నుల రూపంలో వసూలు చేసి ట్రెజరీలో జమ చేసిన నిధులను ఫ్రీ జింగ్ చేయకుండా, గ్రామ అవసరాలు, అభివృద్ధి పనులకు వినియోగించుకునే అవకాశం కల్పించాలని శ్రీనివాస్ గౌడ్ కోరారు. ప్రజా ప్రతినిధులుగా విధులు నిర్వహిస్తున్న సర్పంచు లను ఎవరైనా అన్యాయంగా దూషించినా, అవమానించినా చట్టపరమైన రక్షణ కల్పించాలని, సర్పంచుల గౌరవాన్ని కాపాడే విధంగా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రభు త్వాన్ని కోరారు. రాష్ట్ర అధ్యక్షుడు సుర్వి యాదయ్య గౌడ్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీలకు ఆర్థిక స్వేచ్ఛ కల్పించి, సర్పంచులకు తగిన గౌరవం, అధికారాలు కల్పించాలని కోరారు.గ్రామ పంచాయతీల సమస్యల పరిష్కారం కోసం తెలంగాణ సర్పంచుల సంఘం జేఏసీ నిరంతరం పోరాటం కొనసాగిస్తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు కూరే వెంకటేష్ ముదిరాజ్, రాష్ట్ర కార్యదర్శి గురుదాస్ విక్రమ్ ,జిల్లా అధ్యక్షులు జూకంటి అనిల్ ,విద్ది మోహన్ రావు, నవీన్ గౌడ్,నిరంజన్ రెడ్డి ,ఎర్ర రమేష్, సుభాష్, శాతరాజు ,సనత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయం: ఎమ్మెల్యే తలసాని


కాలనీలో పర్యటిస్తున్న ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్

**సంజీవరెడ్డి నగర్, సెప్టెంబర్ 16, ప్రభాతవార్త** ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని మాజీ మంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. బుధవారం అమీర్‌పేట డివిజన్‌లోని డీకే రోడ్డులో ఉన్న ఆశ్రయ్ కాలనీలో వివిధ శాఖల అధికారులతో కలిసి ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా కాలనీవాసులతో మాట్లాడి స్థానికంగా నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు.కాలనీలో నెలకొన్న పలు సమస్యలను స్థానికులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా, వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను తలసాని శ్రీనివాస్ యాదవ్ ఆదేశించారు. ముఖ్యంగా రెసిడెన్షియల్ ప్రాంతంలో కొన సాగుతున్న కమర్షియల్ కార్యకలాపాల కారణంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని స్థానికులు ఫిర్యాదు చేయడంతో, సమస్యను పరిశీలించి నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని అధికారులను సూచించారు. 2014లో తాను ఎమ్మెల్యేగా ఎన్నికైన అనంతరం సనత్‌నగర్ నియోజకవర్గంలో ఊహించని స్థాయిలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు తలసాని తెలిపారు. కోట్లాది రూపాయల నిధులతో రోడ్ల నిర్మాణం, డ్రైనేజీ వ్యవస్థల అభివృద్ధి, వాటర్ పైప్‌లైన్ల ఏర్పాటు, పాత లైన్ల అభివృద్ధి, కొత్త లైన్ల నిర్మాణం వంటి అనేక పనులు చేపట్టి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలకు పరిష్కారం చూపినట్లు పేర్కొన్నారు.తన దృష్టికి వచ్చిన అనేక దీర్ఘకాలిక సమస్యలకు కూడా పరిష్కారం కల్పించినట్లు ఆయన వివరించారు.ఈ పర్యటనలో మాజీ కార్పొరేటర్ నామన శేషుకుమారి, టౌన్ ప్లానింగ్ ఏసీపీ రమేష్, జీహెచ్ఎంసీ ఏఈ జమీర్, వాటర్ వర్క్స్ ఏఈ మౌనిక, ఎలక్ట్రికల్ ఏఈ మౌనిక, శానిటేషన్ డీఈ వెంకటేష్, బీఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు హన్మంతరావు, నాయకులు ప్రవీణ్ రెడ్డి, నామన సంతోష్ కుమార్, సురేష్ గౌడ్, కరుణాకర్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, ప్రదీప్ గౌడ్, కూతురు నర్సింహ, కట్టా బలరాం, గుడిగే శ్రీనివాస్ యాదవ్, సుమిత్ సింగ్, గోపిలాల్ చౌహన్, గులాబ్ సింగ్, ఉత్తమ్ సింగ్, హరిసింగ్ తదితరులు పాల్గొన్నారు.

## భవిష్యత్తులో ఉత్తమ జర్నలిస్టులుగా స్థిరపడాలి : డాక్టర్ పద్మప్రియ


పద్మప్రియను శాలువాతో సత్కరించిన జర్నలిజం విభాగ విద్యార్థులు

**హైదరాబాద్, సెప్టెంబర్ 16, ప్రభాతవార్త** ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ప్రతిష్ఠాత్మక రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాన్ని అందుకున్న సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం జర్నలిజం, రంగస్థల కళల శాఖాధిపతి ఆచార్య బి.హెచ్. పద్మప్రియకు జర్నలిజం విభాగ విద్యార్థులు ఆత్మీయ సన్మాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. సెప్టెంబర్ 5న తెలంగాణ ప్రభుత్వం యూనివర్సిటీల స్థాయిలో ఈ పురస్కారాన్ని ఆమెకు అందజేసిన నేపథ్యంలో, విభాగానికి చెందిన అధ్యాపకులు, విద్యార్థులు ప్రత్యేకంగా సమావేశమై ఆమెకు అభినందనలు తెలియజేశారు.ఈ సన్మాన సభలో ఆచార్య పద్మప్రియ మాట్లాడుతూ సమాజంలో జర్నలిస్టుల పాత్ర అత్యంత కీలకమైనదని, ప్రజాస్వామ్య వ్యవస్థలో సమాజ దర్పణంగా నిలుస్తూ బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సి న అవసరం ఉందన్నారు. విద్యార్థులు క్రమం తప్పకుండా తరగతులకు హాజరవుతూ అధ్యాపకుల నుంచి సబ్జెక్టు పరమైన నాలెడ్జ్‌ను పూర్తిస్థాయిలో గ్రహించాలని సూచించారు. నిరంతర శ్రమ, క్రమశిక్షణలతో భవిష్యత్తులో ఉత్తమ జర్నలిస్టులుగా సమాజంలో స్థిరపడి, రాబోయే తరాల విద్యార్థులకు ఆదర్శంగా నిలవాలని పిలుపునిచ్చారు.ఈ వేడుకలో విశ్వవిద్యాలయ అధ్యాపక బృందం డాక్టర్ షేక్ హసీనా, డాక్టర్ షేక్ సమీర్, డాక్టర్ వెంకటేశ్వరరావులతో పాటు సిబ్బంది లత, పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొని ఆచార్య పద్మప్రియను ఘనంగా సత్కరించారు. ఆమె మరెన్నో ఉన్నత శిఖరాలను అధిరోహించి, విద్యా రంగంలో మరిన్ని బాధ్యతాయుతమైన పదవులను చేపట్టాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు అందజేశారు.

## మణికొండ ప్రభుత్వ పాఠశాలలో ప్రశాంతంగా ఎన్నికలు

- పాఠశాల లీడర్లుగా విజయం సాధించిన పవిత్ర,చందు
- అభినందించిన ఉపాధ్యాయులు, నాయకులు



మణికొండ ప్రభుత్వ పాఠశాలలో జరిగిన మాదిరి ఎన్నికల్లో గెలుపొందిన విద్యార్థులను అభినందిస్తున్న పుర ప్రముఖులు, ఉపాధ్యాయులు.

**నార్సింగి, సెప్టెంబర్ 16 ప్రభాతవార్త :** మణికొండ ప్రభుత్వ పాఠశాలలో బుధవారం పాఠశాల లీడర్ ఎంపిక కోసం ఎన్నికలు నిర్వహించారు. పాఠశాలలో ఆరో తరగతి నుంచి పదో తరగతి వరకు మొత్తం 911.ఓట్లు ఉన్నాయి. లీడర్ ఎంపిక కోసం 6.మంది అమ్మాయిలు, 8.మంది అబ్బాయిలు మొత్తం 14.మంది పోటీ పడ్డారు. అచ్చం జెనరల్ ఎన్నికల వలే పోటీలో నిలిచిన విద్యార్థులు అన్ని తరగతులలోకి వెళ్లి పాఠశాల లీడర్‌గా నాకు ఓట్లు వేయాలని ప్రచారం నిర్వహించారు. బుధవారం సాంఘీక శాస్త్రంను బోధించే ఉపాధ్యాయులు వరలక్ష్మీ, విజయ్ కుమార్, కిషన్, సత్తయ్యల నేతృత్వంలో ఓటింగ్ నిర్వహించారు. ఈ ఓటింగ్‌లో అమ్మాయిలలో గొల్ల పవిత్ర 339.ఓట్లు, అబ్బాయిలలో గొల్ల చందు 336. ఓట్లు సాధించి విజయకేతనం ఎగురవేశారు. పాఠశాల లీడర్లుగా విద్యార్థుల ఓట్లతో విజయం సాధించిన పవిత్ర, చందులను పాఠశాల ఉపాధ్యాయులు అరుణ కుమారి, వెంకటప్ప, శివరాంలు మణికొండ మాజీ ఫ్లోర్ లీడర్ కొండకళ్ల రామకృష్ణారెడ్డి నాయకులు ఏర్పుల కుమార్, బుద్దోలు శ్రీరాములు, విద్యార్థుల తల్లిదండ్రులు అభినందించి, ఆశీర్వదించారు. ఈ సందర్భంగా రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు ప్రజాస్వామ్యం అంటే ఏమి టీ, ఎలా మన పాలకులను మనమే మన ఓట్లతో ఎంపిక చేసుకుంటాము? అన్న వివరాలు తెలుసుకునేందుకు ఈ మాదిరి ఎన్నికలు ఉపకరిస్తాయన్నారు.ఈవిధానం వలన విద్యార్థులలో నాయకత్వ లక్షణాలు పెరుగుతాయని వివరించారు.

### భరత్‌నగర్ బస్‌స్టాప్ వద్ద గుర్తుతెలియని వ్యక్తి మృతి

**సంజీవరెడ్డి నగర్, సెప్టెంబర్ 16, ప్రభాతవార్త:** సనత్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని భరత్‌నగర్ బస్టాప్ వద్ద ఫుట్‌పాత్‌పై గుర్తుతెలియని వ్యక్తి మృతిచెందిన ఘటన చోటుచే సుకుంది. సనత్‌నగర్ ఇన్‌స్పెక్టర్ అశోక్ తెలిపిన వివరాల ప్రకారం భరత్‌నగర్ బస్టాప్ సమీపంలోని ఫుట్‌పాత్‌పై ఓ వ్యక్తి పడివుండటాన్ని గుర్తించిన స్థానికులు పోలీసులకు సమా చారం అందించారు.దీంతో సనత్‌నగర్ పోలీసులు 108 అంబులెన్స్‌కు సమాచారం ఇవ్వగా, వైద్య సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. అప్పటికే సదరు వ్యక్తి మృతి చెందినట్లు నిర్ధారించారు. అనంతరం మృతదేహాన్ని 108 అంబులెన్స్‌లో గాంధీ ఆసుపత్రికి తరలించి మార్చురీలో భద్రపరిచారు.మృతుడి వివరాలు, ఆచూకీ ఇంకా తెలియరాలేదని పోలీసులు తెలిపారు. మృతుడిని గుర్తించిన వారు లేదా అతడి కుటుంబ సభ్యుల గురించి సమాచారం తెలిసిన వారు సనత్‌నగర్ పోలీసులను సంప్రదించాలని ఇన్‌స్పెక్టర్ అశోక్, సబ్‌ఇన్‌స్పెక్టర్ వెంకటేశం కోరారు.

### ఈ పెట్టి కేసులో నిందితుడికి జైలు,జరిమానా

**కార్వాన్, సెప్టెంబర్16(ప్రభాతవార్త)** కుల్సుంపురా పోలీస్ స్టేషన్ పరిధి రాంసింగ్ పుర ప్రాంతంలో విధుల్లో ఉన్న హోం గార్డ్ పైదాడికి పాల్పడిన వ్యక్తికి గౌరవ కోర్టు 15 రోజుల జైలు శిక్ష,జరిమానా విధించడం జరిగింధనికుల్సుంపురా ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ రాజేంద్ర ప్రసాద్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు.వివరాలు వెల్లడిస్తూ..సెప్టెంబర్ 15న స్టేషన్ పరిధిలోని నెహ్రూ స్కూల్ వద్ద హోంగార్డ్ భాస్కర్ విధులు నిర్వర్తిస్తుండగా జియగూడకు చెందిన పల్లపు శ్రీనివాస్ అనే వ్యక్తి రోడ్ డైవర్షన్‌ను అతిక్రమించి వెళుతుండగా ప్రశ్నించిన హోంగార్డ్‌పై రెచ్చగొట్టే ధోరణితో దుర్భాషలాడి,భౌతిక దాడికి పాల్పడ్డాడు.ఈ ఘటనలో హోమ్ గార్డ్ పిర్యాదు మేరకు కుల్సుంపురా పోలీసులు ఈ పెట్టి కేసు నమోదు చేసి కోర్టుకు హాజరుపరచగా న్యాయస్థానం నిందితుడికి 15 రోజుల జైలు శిక్ష,రూ.3,050లు జరిమానా విధించింది.

### బాలలపై లైంగిక దృశ్యాల ప్రచారం

**జూబ్లీహిల్స్, సెప్టెంబరు 16, ప్రభాతవార్త:** ఆన్‌లైన్‌లో బాలలపై లైంగిక దోపిడీ, వేధింపులకు సంబం ధించిన దృశ్యాలను ప్రచారం చేసినట్లు వచ్చిన సైబర్ టిప్‌లైన్ సమాచారంతో సనత్‌నగర్, మధురానగర్ పోలీసులు ఇద్దరిపై వేర్వేరు కేసులు నమోదు చేశారు. పోలీసుల వివరాల ప్రకా రం.. బబ్బుగూడలోని ఓ ఇంటి నుంచి బాలలపై లైంగిక దోపిడీ, వేధింపులకు సంబంధించిన దృశ్యాల ఆన్‌లైన్ ప్రసారం జరిగినట్లు గూగుల్ ద్వారా అందిన సైబర్ టిప్‌లైన్ సమా చారం ఆధారంగా గోచలం వీరేశంపై ఐటీ చట్టంలోని 67(బి) సెక్షన్ కింద కేసు నమోదు చేశారు.మరో ఘటనలో.. అమీర్‌పే ట ఎల్లారెడ్డిగూడకు చెందిన మహ్మద్ షరీఫ్ ఇన్‌స్టాగ్రామ్ ద్వారా బాలలపై లైంగిక దోపిడీకి సంబంధించిన దృశ్యాలను అప్‌లోడ్/షేర్ చేసినట్లు సైబర్ టిప్‌లైన్ ద్వారా సమాచారం అందిందని మధురానగర్ పోలీసులు తెలిపారు. తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో నుంచి అందిన సమాచారాన్ని పరిశీలించిన అనంతరం షరీఫ్‌పై ఐటీ చట్టంలోని 67(బి) సెక్షన్ కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

### తెలంగాణ విమోచన దినోత్సవానికి హాజరుకావాలి

**జూబ్లీహిల్స్, సెప్టెంబరు 16, ప్రభాతవార్త:** తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకుని సెప్టెంబర్ 17న సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో నిర్వహించే వేడుకలకు ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరుకావాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు జూటూరు కీర్తిరెడ్డి పిలుపునిచ్చారు. నిజాం నిరంకుశ పాలన, రజాకార్ల అరాచకాలకు వ్యతిరేకంగా పోరాడి తెలంగాణకు విముక్తి సాధించిన వీరయోధుల త్యాగాలను స్మరించుకోవాల్సి న బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.


స్వామివివేకానంద యూత్ గణేశుని పూజలో పాల్గొన్న ప్రభాకర్‌రెడ్డి

## గణపతికి ప్రభాకర్‌రెడ్డి పూజలు

**ఘట్‌కేసర్, సెప్టెంబరు 16, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ డివిజన్ ఇడబ్ల్యూఎస్ కాలనీలో డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు బొక్క ప్రభాకర్‌రెడ్డి వినాయకపూజలో పాల్గొన్నారు. స్వామివివేకానంద యువజనసంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శ్రీవిఘ్నేశ్వరస్వామి మండపాన్ని బుధవారం ఆయన సందర్శించి గణపతికి పూజలు చేశారు. ఈసందర్భంగా నిర్వహకులు ప్రభాకర్‌రెడ్డిని శాలువాతో సన్మానించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈకార్యక్రమంలో ఎన్ఎఫ్‌సీనగర్ మాజీ సర్పంచ్ మెడబోయిన వెంకటేష్ ముదిరాజ్, మాజీ వార్డు సభ్యులు బర్ల దేవేందర్ ముదిరాజ్, డివిజన్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ బర్ల రాధాకృష్ణ ముదిరాజ్, కాలనీఅధ్యక్షులు కేశవపట్నం ఆంజనేయులు, కార్యదర్శి పి.శశిధరన్, దంతాల వెంకటయ్య, అబ్బగోని నందగోపాల్ గౌడ్, డివిజన్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు సారా శ్రీనివాస్‌గౌడ్, యూత్ సభ్యులు దంతాల అనిల్‌కుమార్, శివరాత్రి సురేష్, ఎం.రామ్ మోహన్, పూల సతీష్ ముదిరాజ్, పిల్లి అశోక్ ముదిరాజ్, వంజరి మల్లేష్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

### ఓటర్ల జాబితాపై అఖిలపక్ష నాయకులతో సమావేశం

**కొడంగల్,సెప్టెంబరు 16,ప్రభాతవార్త:** కొడంగల్‌లో ఓటర్ల జాబితా సవరణపై రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా అదనపు కలెక్టర్ వెంకటాచారి సమావేశం నిర్వహించారు.బుధవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో జరిగిన భేటీలో ఎన్నికల అధికారులు సవరణ ప్రక్రియపై వివరించారు.ఓటర్ల వివరాల పరిశీలన,మార్పులు, చేర్పులు, అభ్యంతరాల స్వీకరణ,కొత్త ఓటర్ల నమోదు తదితర అంశాలపై చర్చించారు.జాబితా ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించేందుకు సహకరించాలని అధికారులు సూచించారు. ఈ సమావేశంలో తహశీల్దార్ రాంబాబు,మున్సిపల్ కమీషనర్ బలరాంనాయక్,ఆయా పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత డెర్మటాలజీ వైద్య శిబిరం

**కొడంగల్,సెప్టెంబరు 16,ప్రభాతవార్త:** కొడంగల్ లయన్స్‌క్లబ్ అధ్వర్యంలో ఈనెల 19 శనివారం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచిత డెర్మటాలజీ(చర్మవ్యాధుల) వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు లయన్స్‌క్లబ్ అధ్యక్షులు డాక్టర్ రవీంద్రయాదవ్ తెలిపారు.బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1గంట వరకు నిర్వహించే ఉచిత వైద్య శిబిరాన్ని కొడంగల్‌తో పాటు పరిసర గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈ వైద్య శిబిరంలో చర్మవ్యాధి నిపుణులచే ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించడంతో పాటు అవసరమైన వారికి వైద్య సలహాలు,సూచనలు అందించనున్నట్లు తెలిపారు.చర్మ సంబంధిత సమస్యలు ఉన్న ప్రజలు ఈ ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.ఈ సందర్భంగా లయన్స్‌క్లబ్ కార్యదర్శి డాక్టర్ సాకేత్,కోషాధికారి మురారి వశిష్ట,భీంరాజ్ తదితరులు ఉన్నారు.

## అభివృద్ధి పనులకు శంకుస్థాపన


డబిల్‌పూర్‌లో అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎల్లంపేట మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీదేవి

**మేడ్చల్, సెప్టెంబరు 16,ప్రభాతవార్త:** ప్రజలకు మెరుగైన వసతులే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని ఎల్లంపేట మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీదేవి అన్నారు. మున్సిపల్ పరిధిలోని డబిల్‌పూర్, నూతనకల్ గ్రామాల్లో చేపట్టే సీసీ రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులు, మున్సిపల్ పరిధిలోని రోడ్ల ప్యాచ్ వర్కుల పనులను చైర్మన్ ప్రారంభించారు. అనంతరం నూతనకల్ వార్డు కార్యాలయంలో పోస్ట్ ఆఫీస్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కృష్ణారెడ్డి, వైస్ చైర్మన్ రజిత దేవేందర్ రెడ్డి, కౌన్సిలర్లు సురేష్ రెడ్డి, భాస్కర్, నిషిత, కుమార్, రజిత, శ్రీలత, సాయికుమార్, కల్పన, వరలక్ష్మీ, ఓం ప్రకాశ్, నరసింహ, శారద, అర్చన, నాయకులు పాల్గొన్నారు.

## సర్దార్ పటేల్ విగ్రహనికి పాలాభిషేకం


సర్దార్ పటేల్ విగ్రహనికి పాలాభిషేకం నిర్వహించిన బిజెపి నాయకులు

**మేడ్చల్, సెప్టెంబరు 16,ప్రభాతవార్త:** సెప్టెంబరు 17న తెలంగాణ విమోచన దినాన్ని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేస్తూ మేడ్చల్ పట్టణ పరిధి కిష్టాపూర్‌లోని సర్దార్ వల్లభాయ్ పటేల్ విగ్రహనికి బీజేపీ నాయకులు పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు బుద్ది శ్రీనివాస్, జిల్లా మాజీ అధ్యక్షుడు విక్రంరెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సుదర్శన్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి మోహన్‌రెడ్డి, ఉపాధ్యక్షులు ప్రభాకర్‌రెడ్డి, జగన్ గౌడ్, మేడ్చల్ మున్సిపల్ అధ్యక్షురాలు శైలజా హరినాథ్, ఎల్లంపేట మున్సిపల్ శ్రీశైలం యాదవ్, మాజీ సర్పంచ్ మురళీధర్ గుప్త, నాయకులు శ్రీనివాస్ గౌడ్, శ్రీకాంత్, ప్రేమ్‌దాస్, వంశీ, రాజు, సత్యనారాయణరెడ్డి, శ్రీనాథ్‌రెడ్డి, పోచయ్య పాల్గొన్నారు.

### తరుణి కేంద్రం నుంచి 15 ఏళ్ల గర్భిణి బాలిక అదృశ్యం

**జూబ్లీహిల్స్, సెప్టెంబరు 16, ప్రభాతవార్త:** ఆరు నెలల గర్భిణిగా ఉన్న 15 ఏళ్ల బాలిక సోమాజిగూడలోని పునరావాస కేంద్రం నుంచి అదృశ్యమైన ఘటనపై పోలీసులు కేసు నమోదు చేశారు. వివరాల ప్రకారం.. వికారాబాద్ జిలాకు చెందిన బాలిక(15) ఓ పోక్సో కేసులో భాగంగా ఈ నెల 9న వికారాబాద్ డీసీపీయూ అధికారులు తరుణ స్కిల్ సెంటర్‌లో చేర్పించారు. ఈ నెల 13న తెల్లవారుజామున 2 గంటల సమయంలో కేంద్రంలో పనిచేస్తున్న ధనలక్ష్మి గదులను తనిఖీచేయగా రోజా కనిపించలేదు. తోటి బాలికలను విచారించినా ఆచూకీ తెలియలేదు. దీంతో సీసీ కెమెరాలను పరిశీలించగా.. తెల్లవారుజామున 1.35 గంటలకు రోజా గేటు గ్రిల్ ఎక్కి కేంద్రం బయటకు వెళ్లినట్లు గుర్తించారు. చుట్టుపక్కల ప్రాం తాల్లో గాలించినా ఆచూకీ లభించకపోవడంతో డయల్ 100కు సమాచారం అందించారు. ఫిర్యాదు మేరకు సోమాజిగూడ పోలీసులు బీఎన్ఎస్ 137(2) సెక్షన్ కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**మొయినాబాద్, సెప్టెంబరు 16, ప్రభాతవార్త :** మొయినాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రజలు సైబర్ నేరాలపట్ల అప్రమత్తంగా మెలగాలని మొయినాబాద్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ శ్రీ వై. మల్లికార్జున్ రెడ్డి, డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ ఉపేందర్ అన్నారు.సైబర్ నేరాల నివారణపై ప్రజలకు బుధవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ.. సైబర్ నేరగాళ్లు కొత్త కొత్త పద్ధతుల ద్వారా ప్రజలను మోసం చేస్తున్నారని తెలిపారు. తెలియని ఫోన్ కాల్స్, నకిలీ లింకులు, ఓటీపీలు, బ్యాంక్ ఖాతా వివరాలు, ఆధార్ మరియు పాన్ వివరాలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఇతరులతో పంచుకోవద్దని సూచించారు. సోషల్ మీడియా వేదికల ద్వారా వచ్చే అనుమానాస్పద సందేశాలు, పెట్టుబడి ఆఫర్లు మరియు ఉద్యోగ అవకాశాల పేరుతో జరిగే మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు అవగాహన కల్పించారు.అదేవిధంగా, ఏదైనా సైబర్ మోసానికి గురైన వెంటనే జాతీయ సైబర్ హెల్ప్‌లైన్ నంబర్ 1930కు ఫోన్ చేయాలని, అలాగే సైబర్ క్రైమ్ పోర్టల్‌లో ఫిర్యాదు నమోదు చేయాలని సూచించారు. ప్రజలు సైబర్ భద్రతా నియమాలను పాటించడం ద్వారా తమ వ్యక్తిగత మరియు ఆర్థిక సమాచారాన్ని రక్షి ంచుకోవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.

## 18న నిరుద్యోగ యువతకు ఉద్యోగ మేళా

..మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా ఉపాధి కల్పన అధికారి ఎం.రాధిక

..అందుబాటులో 120ఉద్యోగ ఖాళీలు..ఇంటర్వ్యూలు

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబరు 16, ప్రభాతవార్త:** ఈ నెల 18వ తేదీన నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించటానికి ఉద్యోగ మేళా రంగారెడ్డి రీజియన్ ఆఫీస్‌లో ఐటిఐ శాంతినగర్ దగ్గర (హైదరాబాద్) లో జరుగుతుందని మేడ్చల్–మల్కాజ్‌గిరి జిల్లా ఉపాధి కల్పన అధికారి ఎం.రాధిక పేర్కొన్నారు. మేడ్చల్–మల్కాజ్‌గిరి, రంగారెడ్డి జిల్లాల ఉపాధి కల్పన శాఖల ఆధ్వర్యంలో రంగారెడ్డి రీజియన్ శాంతినగర్ ఐటిఐ దగ్గర రీజనల్ ఆఫీస్‌లో ఉద్యోగ మేళా జరుగుతుందని ఆమె తెలిపారు. ఈ ఉద్యోగ మేళాలో రావిస్ సాఫ్ట్‌వేర్ సొల్యూషన్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ వారు అర్హులైన అభ్యర్థులను ఎంపిక చేయటం జరుగుతుందన్నారు. దీనిలో ఉద్యోగ ఖాళీలు 120 అందుబాటులో ఉన్నట్లు వివరించారు. దీనిలో కస్టమర్ సపోర్టు ఎక్జిక్యూటివ్ 80పోస్టులు, ఫీల్డ్ సెల్స్ ఎక్జిక్యూటివ్ 40పోస్టులు ఉన్నట్లు తెలిపారు. కస్టమర్ సపోర్ట్ ఎక్జిక్యూటీవ్ పోస్టులకు నెలకు 21వేల రూపాయల వేతనం, ఫీల్డ్ సెల్స్ ఎక్జిక్యూటీవ్స్ పోస్టులకు నెలకు 26వేల రూపాయల వేతనం ఉంటుందన్నారు. రంగారెడ్డి, మేడ్చల్ జిల్లా ఉపాధి కల్పన అధికారుల ఆధ్వర్యంలో ఎంపికైన అభ్యర్థులు భేగంపేట్ హైదరాబాద్‌లో విధులు నిర్వహించాల్సి ఉంటుందని ఆమె తెలిపారు. ఆసక్తి అర్హత ఉన్న నిరుద్యోగులు తమ విద్యార్హత ధృవపత్రాలు, రెజ్యూమ్స్, ఇతర అవసరమైన పత్రాలతో ఉద్యోగ మేళాకు హాజరు కావాలని, అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఉపాధి కల్పన అధికారి ఎం.రాధిక సూచించారు. మరిన్ని వివరాలకు 9866465024, 7842617596 ఫోన్ నెంబర్లలో సంప్రదించాలని ఆమె సూచించారు.

## సర్వీస్‌రోడ్డుపై వీధిదీపాల మంజూరుతో హర్షం


సర్వీస్‌రోడ్డుపై స్తంభాలను పరిశీలిస్తున్న మాజీ ఎంపిపి సుదర్శన్‌రెడ్డి, ఎన్‌హెచ్‌ఏఐ అధికారులు

**ఘట్‌కేసర్, సెప్టెంబరు 16, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ సర్కిల్ ఎదులాబాద్ డివిజన్ అవుషాపూర్‌లో ఎన్నో ఏళ్లుగా నెలకొన్న వీధి దీపాల సమస్యకు పరిష్కారం లభించిందని ఘట్‌కేసర్ మాజీ ఎంపిపి ఏనుగు సుదర్శన్‌రెడ్డి తెలిపారు. సర్వీస్‌రోడ్డుపై గత కొన్ని సంవత్సరాలుగా వీధిదీపాలు లేకపోవడంతో రాత్రి వేళల్లో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయాన్ని ఆయన ఎన్‌హెచ్ఏఐ అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఈసమస్యపై ఎన్‌హెచ్‌ఏఐ వరంగల్ పీడీ భరద్వాజ్‌ను కలిసి వినతిపత్రం అందజేసి అవుషాపూర్ ప్రజలు, వాహనదారులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను వివరించారు. సమస్యపై వెంటనే స్పందించిన పీడీ భరద్వాజ్ తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం ఎన్‌హెచ్‌ఏఐ అధికారులు అవుషాపూర్‌కు చేరుకుని వీధి దీపాలు ఏర్పాటు చేయాల్సిన ప్రాంతాలను మాజీ ఎంపిపి సుదర్శన్‌రెడ్డి, మాజీ ప్రజాప్రతినిధులతో కలిసి పరిశీలించారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని లైట్లు ఏర్పాటు చేసేందుకు అనుమతులు మంజూరు చేయడం పట్ల వైఎస్ఆర్ ఎన్‌హెచ్‌ఏఐ పీడీ భరద్వాజ్, సంబంధిత అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలకు ఇబ్బంది కలిగించే సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తామని వైఎస్ఆర్ తెలిపారు.ఈకార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సభ్యులు ఏనుగు లక్ష్మారెడ్డి, మచ్చేంధర్‌రెడ్డి, వెంకటేష్ గౌడ్, చిలకమారి మహేష్, ప్రవీణ్, సలీం తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటికి ఇందిరమ్మ కుట్టు మిషన్ పథకం లబ్ధి కోసం

## ధరఖాస్తుల గడువును ఈ నెల 30వ తేదీ వరకు పొడిగింపు

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబరు 16, ప్రభాతవార్త:** ఇంటింటికి ఇందిరమ్మ కుట్టుమిషన్ పథకం కింద నిరుద్యోగ బిసి మహిళలు కుట్టుమిషన్ పొందటానికి ధరఖాస్తులు చేసుకోవటానికి ఈ నెల 30వ తేదీ వరకు గడువును ప్రభుత్వం పొడిగించినట్లు మేడ్చల్ జిల్లా బిసి అభివృద్ధి అధికారి టి.ఝాన్సీరాణి పేర్కొన్నారు. ఈ నెల 15వ తేదీ నుంచి 30వ తేదీ వరకు ధరఖాస్తులు చేసుకోవటానికి గడువును పొడిగించినందున బిసి మహిళలు అర్హులైన ఆసక్తి ఉన్న వారు ధరఖాస్తులు చేసుకోవాలని ఆమె సూచించారు. జిల్లాకు చెందిన అర్హులైన బిసి మహిళలు తెలంగాణ ప్రభుత్వ బిసి సంక్షేమ శాఖ ఆన్‌లైన్ పోర్టల్‌లో ధరఖాస్తులు ఈ నెలాఖరు వరకు చేసుకోవాలని ఆమె సూచించారు. బిసి వర్గానికి చెందిన నిరుద్యోగ మహిళగ ఉండాలన్నారు. అత్యంత పేదలు, నిరాశ్రయులు, వితంతువులు, ఒంటరి మహిళలు, అనాథలకు ప్రాధాన్యత ఇవ్వటం జరుగుతుందన్నారు. ఆధార్‌కార్డు, ఓటరు గుర్తింపుకార్డు, తెల్లరేషన్ కార్డు లేదా సెక్యూరిటీ కార్డు లేదా ఆదాయ ధృవీకరణ పత్రం సిద్దంగ ఉంచుకోవాలన్నారు. ఆసక్తి ఉన్న బిసి మహిళలు దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు.

# మా అంగన్‌వాడి-మా బాధ్యత

**..జిల్లాలో అధికారులు సమన్వయంతో పని చేయాలి**

**..మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్**



మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో పోషణ్ కార్యక్రమంపై సంబంధిత శాఖల అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా అదనపు కలెక్టర్ ఫైజాన్

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబరు 16, ప్రభాతవార్త:** మా అంగన్‌వాడి–మా బాధ్యత అనే లక్ష్యంతో పోషణ్ కార్యక్రమాన్ని జిల్లాలో విజయవంతంగా సమర్ధవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖల సంబంధిత అధికారులు సమన్వయంతో పని చేయాలని మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ ఆదేశించారు. బుధవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లోని ఆయన ఛాంబర్‌లో సంబంధిత జిల్లా అధికారులతో పోషణ్ మాస్‌పై సమీక్ష సమావేశంను నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ మాట్లాడుతూ మహిళలు, గర్భిణీలు, బాలింతలు, కిశోరబాలికల్లో, చిన్నారుల్లో పోషకహారం వినియోగంపై, లోపాలపై సంబంధిత అధికారులు అవగాహన కల్పించాలన్నారు. అధికారులు అందరు సమన్వయంతో ఉంటూ పోషణ సేవలను సమర్ధవంతంగ అమలు చేయాలన్నారు. జిల్లా సంక్షేమ అధికారి మహిళా,శిశు,సంక్షేమ శాఖ ఆద్వర్యంలో జిల్లా స్థాయి లైవ్ డిపార్ట్‌మెంట్ల అధికారులతో సమావేశాన్ని ఆయన నిర్వహించి సమీక్షించారు. వైద్య,ఆరోగ్యశాఖ, పంచాయతీరాజ్, విద్యాశాఖ, గ్రామీణాభివృద్ధి, మున్సిపల్‌శాఖల సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. వారికి సమతుల్య ఆహారం, ఫోషకాహారం, ఆరోగ్య పరిరక్షణ, పరిశుభ్రత, రక్తహీనత నివారణ, పలు అంశాలపై అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలని అధికారులను ఆయన ఆదేశించారు. అంగన్‌వాడి కేంద్రాల నుంచి అర్హులైన లబ్దిదారులకు పోషణ్ ట్రాకర్‌లో లబ్దిదారుల వివరాలు నమోదు చేయటం, పోషణ లోపం ఉన్న వారికి అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సమావేశంలో పలువురు జిల్లా సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## నేడు మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ వద్ద తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబరు 16, ప్రభాతవార్త:** మేడ్చల్–మల్కాజ్‌గిరి జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో గురువారం ఉదయం 10గంటలకు తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ కార్యక్రమాన్ని జిల్లా అధికార యంత్రాంగం నిర్వహించనున్నారు. సెప్టెంబరు 17వ తేదీని పురస్కరించుకుని రాష్ట్ర పభుత్వం తెలంగాణ ప్రజా పాలన దినోత్సవాన్ని నిర్వహించటానికి ఏర్పాట్లు చేసింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరేట్ వద్ద జాతీయ పతాక ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. దీనికి సంబంధించి జిల్లా అధికార యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేసింది. జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్లు, జిల్లాకు చెందిన ప్రజాప్రతినిధులు, జిల్లా సంబంధిత అధికారులు, ఉద్యోగులు పాల్గొననున్నారు.



క్షేత్ర పర్యటనలో వరి పొలాన్ని పరిశీలిస్తున్న అధికారులు

## ఆధునిక సాగు పద్ధతులపై రైతులకు శిక్షణ

**దుద్యాల్, సెప్టెంబరు 16, ప్రభాతవార్త:** రైతులకు ఇప్పటికే ఉన్న వ్యవసాయ అనుభవాన్ని ఆధునిక శాస్త్రీయ పరిజ్ఞానంతో అనుసంధానించి, సాగు ఖర్చులు తగ్గిస్తూ పంటల ఉత్పాదకత పెంచేలా ప్రోత్సహించడమే ఆర్వీఎల్ శిక్షణ ప్రధాన లక్ష ్యమని వ్యవసాయ అధికారులు తెలి పారు. వ్యవసాయ శాఖ, ఆత్మ ఆధ్వర్యంలో దుద్యాల్ రైతువేదికలో 30 మంది అభ్యుదయ రైతులకు రెండు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని బుధవారం ప్రారంభించారు. టీఆర్‌వీకే శాస్త్రవేత్త డా. టి. రాజేశ్వర్‌రెడ్డి ఆధునిక వ్యవసాయ పద్ధతులు, పంటల యాజమాన్యం, తెగుళ్ల నియంత్రణపై అవగాహన కల్పించారు. ఏడిఏ బి. వెంకటేశం, మండల వ్యవసాయ అధికారిణి జి. తులసి రైతులకు సూచనలు చేశారు. వరి మేలైన, సన్న రకాల సాగు, ప్రకృతి వ్యవసాయం, నానో ఎరువుల వినియోగం, యూరియా తదితర రసాయన ఎరువులను అవసరానికి అనుగుణంగా వినియోగించడం, సమగ్ర వ్యవసాయ విధానాలపై శిక్షణ ఇచ్చారు. రైతుల పొలాల్లో క్షేత్ర ప్రదర్శనలు నిర్వహించి సాంకేతిక అంశాలను ప్రత్యక్షంగా వివరించారు. డ్రోన్ ప్రతినిధి అఖిల్ డ్రోన్ వినియోగంపై అవగాహన కల్పించారు. ఏఈవోలు సంతోష్, కావ్య, ఏఎంసీ వైస్‌చైర్మన్ వేణుగోపాల్, ఆత్మ చైర్మన్ మల్‌రెడ్డి, పీఏసీఎస్ డైరెక్టర్ ఖలీల్, అభ్యుదయ రైతులు తదితరులు పాల్గొన్నారు.



## కౌలు రైతులను రక్షించాలి: సిపిఎం పార్టీ నాయకులు పి అంజయ్య

**యాచారం, సెప్టెంబరు 16, ప్రభాతవార్త:** తెలంగాణ సాయుధ రైతాంగా పోరాట వారోత్సవాల్లో భాగంగా నాజ్దిక్ సింగారం గ్రామంలో కార్యక్రమం సమావేశం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కమిటి సభ్యులు పి అంజయ్య మాట్లాడుతూ.. లక్షలాది ఎకరాల భూములు భూస్వాముల దగ్గర పెట్టుకొని వెట్టి చాకిరీ చేయించుకునేవారు. దున్నే వాడికి భూమి కావాలని నైజం రజాకార్లు భూస్వాములుకలిసి ప్రజలపై చేసిన దోపిడీ దౌర్జన్యాలు నశించాలని భూస్వాములు జాగీర్‌దారులు సాగించినదాడులు దౌంజ్న్యాలకు వ్యతిరేకంగా ఎర్ర జండా నాయకత్వంలో ఆంధ్ర మహసభ పేరుతో తొలి అమరుడు దొడ్డి కొమరయ్య అమరత్వంతో సాగిన మహత్తర తెలంగాణ సాయుధా రైతంగా పోరాటంలో నైజం రజాకార్లను భూస్వాములను తరికి కొట్టి 4 వేల మంది కమ్యూనిస్టుల ఆత్మ బలి దానంతో3వేల గ్రామాలు విముక్తిచెంది గ్రామ స్వరాజ్యాలు ఏర్పడి 10 లక్షలఎకరాల భూములు పంచడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా అనేక భూచట్టాలు సీలింగ్ గైరాన్ టేనెంట్ రక్షి తకౌల్‌దారు చట్టం పోరంబోగ్ తదితర చట్టాలు వచ్చినవి కాబట్టే మన గ్రామాలల్లో 1400 ఎకరాల భూములు రక్షిత కౌల్ధార్ చట్ట ప్రకారంగా 4 గ్రామాల పేదరైతులకు భూమి వచ్చినా ఇప్పటి పట్టాలు చేయకపోవడం సిగ్గుచేటు ఇబ్రహీంపట్నం ఈ ప్రాంతంలో భూస్వాముల కబంద హస్తాలకింద వున్నా వేలాది ఎకరాల భూముల పైన కృష్ణ మూర్తి (రాగన్న ) నాయకత్వంలో పోచమోని జంగయ్య బర్ల శివయ్య కోటప్ప అడివయ్య జంగారెడ్డి గ్రామాలలో ప్రజలను చైతన్యం చేసి పెద్ద ఎత్తున భూ పోరాటాలు నడిపి వేలాది ఎకరాల భూములు పంచిన చరిత్ర వారిది. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఎం జంగయ్య గోపాల్ రాములు శ్రీరాములు రవి తదితరులు పాల్గొన్నారు.

### భూమి కోసం.. భుక్తి కోసం.. వెట్టి చాకిరీ విముక్తి కోసం సాగిన పోరాటం

**షాద్‌నగర్, సెప్టెంబరు 16, ప్రభాతవార్త :** వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట చరిత్రను వక్రీకరించే ప్రయత్నాలను ప్రజలు గుర్తించాలని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కాడిగళ్ల భాస్కర్ అన్నారు. వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాల్లో భాగంగా సీపీఎం షాద్‌నగర్ కమిటీ ఆధ్వర్యంలో పట్టణ కార్యదర్శి శ్రీను నాయక్ అధ్యక్షతన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం – వక్రీకరణ, వాస్తవాలు" అనే అంశంపై బుధవారం షాద్‌నగర్ పట్టణంలోని పెన్షనర్ల కార్యాలయంలో సెమినార్ నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న కాడిగళ్ల భాస్కర్ మాట్లాడుతూ.. భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరీ విముక్తి కోసం, నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా, గ్రామాల్లో భూస్వాముల దోపిడీ, దౌర్జన్యాలకు వ్యతిరేకంగా తెలంగాణ రైతాంగం సాగించిన పోరాటం భారతదేశ చరిత్రలో ఒక



ముఖ్యమైన రైతాంగ ఉద్యమంగా నిలిచిందన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో కమ్యూనిస్టు పార్టీకి చెందిన అనేక మంది కార్యకర్తలు, రైతులు ప్రాణత్యాగం చేశారని భాస్కర్ తెలిపారు. సుమారు నాలుగు వేల మంది కమ్యూనిస్టులు, రైతు కార్యకర్తలు ప్రాణాలు కోల్పోయిన చరిత్ర ఉందన్నారు. పోరాటం సాగిన ప్రాంతాల్లో గ్రామ రాజ్యాలు ఏర్పడి ప్రజల ఆధ్వర్యంలో స్థానిక పరిపాలన కొనసాగిందని, సుమారు పది లక్షల ఎకరాల భూమి పేదలు, భూమిలేని రైతులకు పంపిణీ జరిగిందని పేర్కొన్నారు. సీపీఎం జిల్లా నాయకులు ఎం. రాజు మాట్లాడుతూ.. 1948 సెప్టెంబర్ 13 నుంచి 17 వరకు జరిగిన ఆపరేషన్ పోలో అనంతరం హైదరాబాద్ సంస్థానం భారత యూనియన్‌లో విలీనమైందన్నారు. అయితే తెలంగాణలో కమ్యూనిస్టుల సాయుధ పోరాటం వెంటనే ముగియలేదని, 1951 వరకు కొనసాగిందని తెలిపారు. కమ్యూనిస్టు పార్టీ నిర్ణయం అనంతరం 1951 అక్టోబర్‌లో సాయుధ పోరాటాన్ని విరమించినట్లు వివరించారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట చరిత్రను బీజేపీ వక్రీకరించే ప్రయత్నం చేస్తోందని సీపీఎం నాయకులు విమర్శించారు. ముఖ్యంగా యువతకు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం వెనుక ఉన్న సామాజిక, ఆర్థిక పరిస్థితులు, రైతుల పోరాట స్ఫూర్తిని వివరించాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి ఈశ్వర్ నాయక్, ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి శ్రీకాంత్, నాయకులు ఏ. కుర్మయ్య, వెంకటరమణ, మహమ్మద్ బాబు, కావలి రాజు, లక్షి ్మ, పార్వతమ్మ, శ్రీలత, బాలరాజు, రాజు, కే. రాములు, హెచ్. రాములు, పాండు తదితరులు పాల్గొన్నారు. ఎస్ఎఫ్ఐ నాయకులు ఆదిల్, శివ, సాయి, యశ్వంత్, విష్ణు, జానవి, చరిత్ర, చైతన్య, సన తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలు పరిష్కరించాలి

**ఎంపిడిఒకు వినతిపత్రం అందజేసిన వార్డు సభ్యులు**

**యాచారం, సెప్టెంబరు 16, ప్రభాతవార్త:** గ్రామ పంచాయతీల్లో ప్రజాప్రతినిధులుగా ఎన్నుకోబడిన వార్డు మెంబర్ల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరుతూ యాచారం మండల ఎంపిడిఒకి వినతిపత్రం అందజేసినట్లు వార్డు మెంబర్ల ఫోరమ్ మండల అధ్యక్షుడు తలారి సత్యనారాయణ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గ్రామ కార్యదర్శులు వార్డు సభ్యులను చులకనగా చూస్తూ, నిరక్ష్యంగా వ్యవహరిస్తే ఊరుకునే ప్రసక్తి లేదని హెచ్చ రించారు. గ్రామపంచాయతీ అభివృద్ధి వివరాలు, నిధుల ఖర్చుల లెక్కలను అడిగే సంపూర్ణ చట్టబద్ధమైన హక్కు వార్డు మెంబర్లకు ఉందని స్పష్టం చేశారు. ప్రజాస్వామ్యబద్ధంగా ఓట్లతో గెలిచిన వార్డు మెంబర్లకు పంచాయతీ అభివృద్ధి పనులు, నిధుల లెక్కలు అడిగే పూర్తి హక్కు ఉంది. లెక్కలు అడిగితే మీకు అర్హత లేదు అని గ్రామ కార్యదర్శులు బెదిరించడం అహంకార పూరిత చర్య. ఇటువంటి వైఖరిని వెంటనే మానుకోవాలి. గ్రామ పంచాయతీ పరిపాలన పారదర్శకంగా ఉండాలి. ప్రజాధనం ఖర్చు వివరాలను ప్రజాప్రతినిధులకు అందుబాటులో ఉంచాల్సిన బాధ్యత అధికారులపై ఉంది. గ్రామ కార్యదర్శులు తమ తీరు మార్చుకోకపోతే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పెద్ద ఎత్తున ఆందోళన బాట పడతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్లు వి. మహేష్, సంజీవరెడ్డి, రామకృష్ణ, పోలే శివ, కంబాలపల్లి విప్లవ్ కుమార్, కొండ్రెడ్డి రాజు, వినోద్, విప్లవ్ కుమార్‌కు పాల్గొన్నారు.



ఎంపిడ వినతి పత్రం అందజేస్తున్న వార్డు సభ్యులు



సమావేశంలో మాట్లాడుతున్న మండల ఎపిఎం వెంకన్న



సమావేశంలో పాల్గొన్న మహిళా సమైఖ్య సిబ్బంది,మహిళ సంఘం సభ్యులు

## మహిళల ఆర్థికాభివృద్ధే ధ్యేయం : ఎపిఎం వెంకన్న

**దౌల్తాబాద్, సెప్టెంబరు 16, ప్రభాతవార్త:** దౌల్తాబాద్ మండల కేంద్రంలో మండల మహిళా సమాఖ్య 24వ వార్షిక మహాసభ సమావేశం ఘనంగా నిర్వహించారు. మండల సమాఖ్య అధ్యక్షురాలు నర్సమ్మ అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశానికి మండలంలోని 40 గ్రామ సంఘాల పాలకవర్గ సభ్యులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో తొలుత మహాసభ నివేదికను చదివి వినిపించడంతో పాటు, మండల సమైఖ్య ఆదాయ వ్యయాలపై సభ్యులు విస్తృతంగా చర్చించారు. ఈ మహాసభకు జిల్లా ప్రాజెక్టు మేనేజర్ (డీపీఎం ఫైనాన్స్) నరసింహులు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సంధర్భంగా మండల ఏపీఎం వెంకన్న మాట్లాడుతూ.. మండలంలోని అన్ని సంఘాలకు ఆర్థికపరమైన రుణాలు ఇప్పించేలా చర్యలు తీసుకుంటామన్నారు. సంఘాలలో మిగిలిపోయిన అర్హులైన ప్రతి ఒక్కరిని సభ్యులుగా చేర్పించాలని, కార్యక్రమాలను గ్రామ స్థాయి నుండి ప్రతి సభ్యురాలి వరకు చేరవేసి ప్రభుత్వ ఫలాలు అందరికీ అందేలా చూడాలని పిలుపునిచ్చారు. అలాగే శ్రీనిధి, బ్యాంకు రుణాలను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని, రుణాలు సకాలంలో చెల్లించి వంద శాతం రికవరీ సాధించాలని సమావేశంలో నిర్ణయించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సమైఖ్య కార్యదర్శి యశోద, కోశాధికారి భీమమ్మ, మండల సమాక్య సిబ్బంది, సీసీలు రామకృష్ణ, బాల్‌రాజ్, జయమ్మ, రాజు, ఆనందమ్మలతో పాటు 40 గ్రామ సంఘాల పాలకవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

### గౌడ కులస్తుల సంక్షేమం కోసం ముందుకు సాగుతా

**జవహర్ నగర్, సెప్టెంబరు 16,ప్రభాతవార్త:** జవహర్‌నగర్ డివిజన్ పరిధిలోని బిజెఆర్‌నగర్‌లో గౌడ సంఘం నుతన కమిటి ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమం ఘనంగా జరిగింది. గౌడ కులస్తులు, సంఘం సభ్యులు కలిసి నిర్వహించిన ఈకార్యక్రమానికి కాలనీవాసులు, స్థానికులు, వివిధ పార్టీల నాయకులు, సంఘం పెద్దలు, ప్రముఖులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఈసందర్భంగా వచ్చిన వారికి అన్నదానం చేశారు. బిజెఆర్‌నగర్‌లో సందడి నెలకొంది .కార్యక్రమానికి జవహర్‌నగర్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సైదులు ముఖ్య అతిథిగా హజరయ్యారు. ఈసందర్భంగా గౌడ సంఘం సభ్యులు, పెద్దలు ఆయనను శాలువాతో ఘనంగా సత్కరించారు. నూతన కమిటి ఏర్పాటైన తర్వాత చేపట్టిన అన్నదాన కార్యక్రమానికి స్థానికుల నుంచి మంచి స్పందన లభించింది. కమిటి సభ్యులు, సంఘం నాయకులు సమన్వయంతో కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. కమిటి సభ్యులు మాట్లాడుతూ.. బిజెఆర్‌నగర్ పరిధిలో గౌడ కులస్తులందరిని ఒకే వేదికపైకి తీసుకువచ్చి సంఘాన్ని మరింత బలోపేతం చేయడంతో పాటు, భవిష్యత్తులో సొసైటి ఏర్పాటు చేసుకునే ఆలోచనకూడా ఉందని తెలిపారు. గౌడ కులస్తుల సంక్షేమం, ఐక్యత కోసం అందరి సహకారంతో ముందుకు సాగుతామని పేర్కొన్నారు.

### నర్సప్పగూడ మాజీ సర్పంచ్ కావలి కృష్ణకు మాతృవియోగం

**నందిగామ, సెప్టెంబరు 16, ప్రభాతవార్త :** నందిగామ మండలం, నర్సప్పగూడ మాజీ సర్పంచ్ కావలి కృష్ణ యాదవ్ మాతృమూర్తి కావలి ఈశ్వరమ్మ (93) మృతి చెందారు. సమాచారం తెలిసిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మంగళవారం వారి నివాసానికి వెళ్లి మృతురాలు ఈశ్వరమ్మగారి భౌతిక కాయానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. పరామర్శించిన వారిలో ఎమ్మెల్యే వెంట మాజీ ఎంపీపీ ఏం శివశంకర్ గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దేపల్లె కుమార స్వామి గౌడ్, మాజీ అధ్యక్షుడు జంగ నరసింహులు, చేగూరు సింగిల్ విండో చైర్మన్ పసుల బుచ్చయ్య, నందిగామ సర్పంచ్ కొమ్ము కృష్ణ, చేగూరు సర్పంచ్ మంకాల శ్రీశైలం, బుగ్గోనిగూడ సర్పంచ్ బుగ్గ సాలయ్య, వెంకమ్మగూడ సర్పంచ్ గొర్లపల్లి అశోక్, మాజీ ఎంపీటీసీ చంద్రపాల్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు రవీందర్ ముదిరాజ్ ,జగ్గ శేఖర్, అన్వర్ పాషా, గుండాల అనిల్ కుమార్, తదితరులు ఉన్నారు.

# మున్సిపల్ అభివృద్ధికి (కౌన్సిల్) పెద్దపీట

**..మౌళిక సదుపాయాల కల్పనకు కృషి**

**..అలియాబాద్ మున్సిపల్ చైర్మన్ కె.శిరీషకృష్ణారెడ్డి**

**..రూ.1.38కోట్ల అభివృద్ధి పనులకు కౌన్సిల్ ఆమోదం**

**..జరిగిన మున్సిపల్ సాధారణ (కౌన్సిల్) సమావేశం**

**..పాల్గొన్న కమిషనర్,వైస్‌చైర్మన్,కౌన్సిలర్లు,అధికారులు**



అలియాబాద్ మున్సిపల్ సాదారణ సమావేశంలో మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ కె.శిరీషకృష్ణారెడ్డి,పాల్గొన్న వైస్‌చైర్మన్,కమిషనర్, కౌన్సిలర్లు,సంబంధిత అధికారుల దృశ్యం

**శామీర్‌పేట, సెప్టెంబరు 16, ప్రభాతవార్త:** అలియాబాద్ మున్సిపల్ అభివృద్ధికి (కౌన్సిల్) పెద్దపీట వేస్తున్నట్లు, వార్డులలో మౌళిక సదుపాయాలు కల్పించటానికి కృషి చేస్తున్నట్లు అలియాబాద్ మున్సిపల్ చైర్మన్ కె.శిరీషకృష్ణారెడ్డి పేర్కొన్నారు. బుధవారం శామీర్‌పేట మండలం అలియాబాద్ మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ సాధారణ సమావేశం చైర్మన్ శిరీషకృష్ణారెడ్డి అధ్యక్షతన జరిగింది. దీనిలో రూ.1.38కోట్ల నిధులతో అభివృద్ధి పనులు వివిధ వార్డులలో చేపట్టటానికి కౌన్సిల్ ఆమోదం పొందినట్లు తెలిపారు. పారిశుద్ధ్యం, డ్రైనేజీ, రహదారులపై కీలక నిర్ణయాలు తీసుకోవటం జరిగింది. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ కె.శిరీషకృష్ణారెడ్డి మాట్లాడుతూ వార్డులలో ప్రజల అవసరాలకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. అభివృద్ధి పనులు వేగవంతంగ జరిగేలా చర్యలు తీసుకుంటున్నట్లు, పురపాలక సంఘం అభివృద్ధికి ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో ఉంటూ సహకరిస్తూ పని చేయాలని సూచించారు. ఈ సమావేశంలో పారిశుధ్య నిర్వహణ, భూగర్భ మురుగునీటి కాలువల నిర్వహణ,నిర్మాణం, డ్రైనేజీ వ్యవస్థల అభివృద్ధి, అంతర్గత రహదారుల మరమ్మతులు, వీధీ దీపాల నిర్వహణ, పార్కులు, హరిత ప్రాంతాల అభివృద్ధి, పలుఅంశాలపై నిర్ణయాలు తీసుకున్నారు. ప్రజలకు మెరుగైనసేవలు అందించటానికి, పరిపాలనా పంమైన అనుమతులకు కౌన్సిల్‌ఆమోదం తెలిపినట్లు తెలిపారు. ఈ సమావేశంలో వైస్‌చైర్మన్ కె.మాలతిమాదవరెడ్డి, కమిషనర్ ఎన్.వెంకట్‌రెడ్డి, పలువురు కౌన్సిలర్లు, సంబంధిత అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# డేటా సెంటర్ల ఏర్పాటుకు ఇక్కడే స్కెచ్..!

**షాద్‌నగర్, సెప్టెంబరు 16, ప్రభాతవార్త :** షాద్ నగర్ నియోజక వర్గంలో కనీవినీ ఎరుగని రీతిలో పెద్ద ఎత్తున డేటా సెంటర్ల ఏంటు.. దానికి అనుగుణంగా వందలాది ఎకరాల సమీకరణ అంశాలు షాద్‌నగర్ నియోజకవర్గ ప్రజల భవిష్యత్తును అంధకారం చేయబోతున్నాయని, దీనికి ఇక్కడే స్కెచ్ వేస్తున్నారని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు స్థానిక నేత పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. నియోజక వర్గంలో మొత్తం "50 డాటా సెంటర్" లకు రంగం సిద్ధం చేస్తున్నారని స్థానిక బాలాజీ వెంచర్లో ఓ ఇంట్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సంబంధించిన అతి దగ్గర వ్యక్తి ఇక్కడ తర్జనభర్జనలు పడుతున్నారని భూసేకరణ తదితర అంశాలను పరిశీలిస్తున్నారని పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి ఆరోపించారు. బుధవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ.. లక్ష్మీదేవి పల్లి రిజర్వాయర్ నిర్మించి దానిద్వారా ఈ డాటా సెంటర్లకు నీరు అందించే ప్రక్రియ కొనసాగుతుందన్న అనుమానాలను ఆయన బలపరిచారు. లక్ష్మీదేవిపల్లి డిపిఆర్ బయటపడితే మొత్తం కథ ప్రజలకు అర్థమవుతుందని అన్నారు. ప్రతిపక్షాల అనుమానాలను నివృత్తి చేయాల్సిన అవసరం ప్రభుత్వంపై ఉందన్నారు. షాద్ నగర్ నియోజకవర్గంలో ఇప్పటికే మూడు డాటా సెంటర్లు నిర్మాణం జరుగుతున్నాయని మరో డేటా సెంటర్ కు అనుమతి సిద్ధంగా ఉందని నియోజకవర్గంలో ఇలా మొత్తం 50 డాటా సెంటర్లు ఏర్పాటు చేసేందుకు కుట్ర నడుస్తుందని అన్నారు. ఇది ఎమ్మెల్యే స్థాయి చేజారిపోయిందని సీఎం లెవెల్లో ఇక్కడ డాటా సెంటర్ల ఏర్పాటుకు పక్కా ప్లాన్ జరుగుతుందన్నారు. చటాన్ పల్లి రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి ఆర్థిక వనరులు సమకూర్చలేక ప్రభుత్వం చేతులెత్తేసిందని పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి ఆరోపించారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో సుమారు 90 కోట్ల రూపాయలు నిర్మాణానికి మంజూరు చేశామని చెప్పారని, ఆ తరువాత ఆ పనులు నచ్చక ఆ విధివిధానాల నచ్చక స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రస్తుత మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ద్వారా మరో 190 కోట్లు అదనంగా కేటాయించబోతున్నట్లు ప్రకటించారని పనులు నెల రోజుల్లో ప్రారంభిస్తామని 2024 లో చెప్పారని ప్రభుత్వం వచ్చి రెండు నెలలు దాటుతున్న హామీ ఎక్కడ అమలు కాలేదని ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. రాష్ట్ర అసెంబ్లీలో స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సిద్దాపూర్ డంపింగ్ యార్డ్ వ్యవహారంపై మాట్లాడడం కన్నా ప్రతిపక్షాలను ముఖ్యమంత్రి ముందు కూర్చోబెట్టి సమస్యను పూర్తిస్థాయిలో అవగాహన పరిస్తే బాగుంటుందని స్థానిక ఎమ్మెల్యే ఆ విధంగా చొరవ చూపాలని పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి రెడ్డి డిమాండ్ చేశారు. సిద్దాపూర్ డంపింగ్ యార్డ్ వ్యవహారంలో ప్రభుత్వం జీవో జారీ చేసిందని ఈ అంశాల్లో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆశించినట్లుగా పని జరగాలంటే ప్రతిపక్ష విపక్షాలను ముఖ్యమంత్రి వద్దకు తీసుకువెళ్తేనే పరిష్కారం లభిస్తుందన్నారు.

## డీకంపోజర్ పై రైతులకు అవగాహన

**షాబాద్, సెప్టెంబరు 16, ప్రభాతవార్త :** పంట అవశేషాలను సేంద్రియ పదార్థంగా మార్చి నేల ఆరోగ్యాన్ని మెరుగుపరిచేందుకు వేస్ట్ డీకంపోజర్ ద్రావణం ఉపయోగపడుతుందని సేవాస్ఫూర్తి ఫౌండేషన్ ప్రాజెక్టు మేనేజర్ రత్నాకర్ అన్నారు. మండల పరిధిలోని ముద్దెంగూడ గ్రామానికి చెందిన కూరగాయల రైతు నర్సింహులు పొలంలో రైతుకు ద్రావణం తయారీ, వినియోగంపై ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... 200 లీటర్ల నీటిలో రెండు కిలోల బెల్లం కరిగించి, డబ్ల్యూడీసీ కల్చర్ను కలిపి 5 నుంచి 7 రోజుల పాటు నీడలో ఉంచే విధంగా చూడాలన్నారు. సిదకదమైన ద్రావణాన్ని ఎకరానికి నెలలో రెం డు నుంచి మూడు సార్లు డ్రిప్ ద్వారా లేదా నీటిపారుదల ద్వారా అందించాలన్నారు. పంట అవశేశాలను కాల్చకుండా నేలలో సేంద్రియ పదార్థంగా మార్చడం ద్వారా సేంద్రియ కార్బన్ పెరిగి, నేల జీవసారం మెరుగుపడుతుందని అన్నారు. ఒక సారి తయారు చేసిన ద్రావణం నుంచి 510 లీటర్లను స్టార్టర్గా తీసుకొని మరో 200 లీటర్ల ద్రావణాన్ని తయారు చేసుకోవచ్చని సూచించారు.

ముద్దెంగూడలో రైతుకు అవగాహన కల్పిస్తున్న సేవాస్ఫూర్తి ఫౌండేషన్ ప్రాజెక్టు మేనేజర్ రత్నాకర్





అమరవీరులకు నివాళులర్పిస్తున్న సిపిఐ నేతలు

### తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటాల వారోత్సవాలు

**శంషాబాద్, సెప్టెంబరు 16,ప్రభాతవార్త :** భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) శంషాబాద్ మండల కార్యదర్శి నర్రగిరి ఆధ్వర్యంలో బుధవారం శంషాబాద్‌లోని అంబేద్కర్ చౌరస్తాలో తెలంగాణ సాయుధ పోరాట అమరవీరులకు నివాళులర్పించి సిపిఐ పార్టీ కార్యవర్గ సభ్యులు రాచమల్ల యాదగిరి జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి రంగారెడ్డి జిల్లా సిపిఐ పార్టీ కార్యవర్గ సభ్యులు రాచమల్ల యాదగిరి ముఖ్య అతిథులుగా హాజరైయ్యారు. ఈ సందర్భంగా రాచమల్ల యాదగిరి, సిపిఐ పార్టీ మండల కార్యదర్శి నర్రగిరి మాట్లాడుతూ... గురువారం(నేడు) హైదరాబాద్ ఎగ్జిబిషన్ గ్రౌండ్ లో బహిరంగ సభ నిర్వహించనున్నట్లు తెలిపారు. చాకలి ఐలమ్మ సిపిఐ పార్టీలో చురుకుగా పనిచేసి ప్రజల సమస్యల కొరకు రైతుల సమస్యల కొరకు పోరాటం ఎనలేనిదని వారు త్యాగాలు చిరస్మరణీయమని అన్నారు. ఐలమ్మ మూడు ఎకరాల భూమిని నిజాం సర్కార్ గుండాలు దేశ ముకులు భూస్వాములుమరియు పెత్తందారులు ఐలమ్మ మూడెకరాల భూమిని పంటను ధ్వంసం చేయడంతో సిపిఐ నాయకులు రవి నారాయణ రెడ్డి బద్దం ఎల్లారెడ్డి ముద్దు మొహిద్దీన్ ను కలిసి ఆమె సమస్యని సీపీఐ నాయకత్వానికి తెలియజేయడంతో సాకలి ఐలమ్మకు అండగా నాయకత్వం ఆనాడు సిపిఐ జెండా పట్టి తుపాకితో నిజాం సర్కారీ తరిమికొట్టటానికి ధైర్యం ఇచ్చిన నాయకులు ఆనాడు ఐలమ్మ అడవిలో ఉండి ఈ గుండా గిరికి వ్యతిరేకంగా పోరాడిన మహా వీరవనిత కొన ఉపిరినింతవరకు సిపిఐ పార్టీకి ప్రజల కొరకు రైతంగం కొరకు రైతంగ సాయుధ పోరాటంలో ముఖ్యపాత్ర వహించిన కమ్యూనిస్టు యోధులకు జోహార్లు అర్పించినారు. తెలంగాణ సాయుధ పోరాటంలో అనేకమంది 4000 మంది అమరులైన త్యాగం అందుకే భారతదేశంలో సిపిఐ త్యాగం పోరాటాల వల్లనే విలీనమైందని ఏ మతోన్మాదికి పార్టీలకు చెప్పుకునే అర్హత లేదన్నారు. ఈ కార్యక్రమంలో శంషాబాద్ సిపిఐ పార్టీ మండల నాయకులు గిలకరాజు, శ్రీనివాస్, దండి రవికుమార్, నరేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## వెల్జాల్లో గణేష్ మండపం నిర్మాణం

**తలకొండపల్లి, సెప్టెంబరు 16, ప్రభాతవార్త:** తలకొండపల్లి మండల పరిధిలోని వెల్జాల్ గ్రామంలో నూతనంగా గణేష్ మండపాన్ని నిర్మింప చేశారు. గ్రామ సర్పంచ్ తనయుడు వానరాశి వెంకటేష్ సొంతంగా ఒక లక్ష రూపాయల నిధులతో శాశ్వతంగా గణేష్ మండపాన్ని నిర్మించి తలకొండపల్లి మాజీ ఎంపీపీ సీఎల్ శ్రీనివాస్ యాదవ్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వెల్జల్ గ్రామంలోని రెండో వార్డులో గల బీసీ కాలనీలో భక్తుల కోరిక మేరకు శాశ్వతంగా గణేష్ మండపాన్ని ఏర్పాటు చేశామని భక్తులకు గ్రామస్తులకు సౌకర్యంగా ఉండేందుకు మండపం మండపం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీసీఎల్ శ్రీనివాస్ యాదవ్, టిఆర్ఎస్ నాయకులు వానరాశి వెంకటేష్, జిల్లా కోచింగ్ సభ్యులు ముజఫర్ రెహమాన్ విజయ్ కుమార్ గణేష్ శ్రీరాములు పాండు శీను శేఖర్ తిరుపతయ్య బాలకృష్ణ తదితరులున్నారు.

### శాలివాహనులకు మినీ ఫంక్షన్ హాల్ నిర్మాణం

**తలకొండపల్లి, సెప్టెంబరు 16, ప్రభాతవార్త:** తలకొండపల్లి మండల పరిధిలోని దేవుని పడకల్ గ్రామంలో శాలివాహనుల కు మినీ ఫంక్షన్ హాల్ ఏర్పాటు కోసం శంకుస్థాపన చేశారు. దేవుని పడకల్ గ్రామ సర్పంచ్ కానుగుల అనిత మల్లేష్ ఆధ్వర్యంలో కొబ్బరికాయలు కొట్టి ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శాలివానులు కుమ్మరి కులస్తుల కోసం స్వచ్ఛందంగా మినీ ఫంక్షన్ హాల్ను నిర్మాణం చేస్తున్నామని, త్వరలో పూర్తి చేసి అందరికీ అందుబాటులోకి తేనున్నట్లు ఈ సందర్భంగా వారికి తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కానుగుల అనిత మల్లేష్, అధ్యక్షులు కానుగుల బాలకృష్ణయ్య నాయకులు మాధవి మల్లేష్ లక్ష్మీ ్మనారాయణ శ్రీను కుమార్ శ్రీరాములు మల్లేష్ సత్యనారాయణ యాదయ్య జంగయ్య తదితరులున్నారు.

### వాడవాడలా పూజలందుకుంటున్న గణనాథులు

**షాబాద్, సెప్టెంబరు 16, ప్రభాతవార్త :** వినాయక చవితి నవరాత్రులలో భాగంగా షాబాద్ మండలంలో వాడవాడలో గణనాధులకు ప్రజలు అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. విఘ్నలు తొలగించాలంటూ షాబాద్, సంకేపల్లిగూడ, ముద్దెం గూడ, మల్లారెడ్డిగూడ, నాగరకుంట, బొబ్బిలిగామ, గొల్లూర్ గూడ, కొమరబండ, హైతాబాద్, బోడంపహాడ్, మన్మర్రి, సర్దార్నగర్, తిర్మలాపూర్ తదితర గ్రామాలల్లోని గ్రామస్తులు, యువకులు బుధవారం అంగరంగ వైభవంగా పూజలు నిర్వహించారు. అనం తరం అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు, చూజీ సర్పంచులు, మాజీఎం పీటీసీలు, ప్రజలు పాల్గొన్నారు.

### రేడియల్ రోడ్డు కూడలి నిర్మాణాన్ని ప్రభుత్వం పునః పరిశీలించాలి

**షాబాద్, సెప్టెంబరు 16, ప్రభాతవార్త :** రేడియల్ రోడ్డు కూడలి నిర్మాణాన్ని ప్రభుత్వం పునః పరిశీలించాలని భారతీయ కిసాన్ సంఘ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గడిగే గజేందర్ గౌడ్ అన్నారు. బుధవారం సంకేపల్లిగూడ వద్ద రైతులను కలిసి వారికి మద్దతుగా నిలిచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం 2017లో చేసిన చట్టం ప్రకారం రైతులకు నష్టపరిహారం చెల్లించాలన్నారు. భూమి అనేది రైతుకు ఆత్మగౌరవంతో సమానమని దానిని చట్టాలను ప్రయోగించి గుంజుకోవడం తగదన్నారు. రేడియల్ రోడ్డు నిర్మాణానికి సేకరిస్తున్న భూముల రైతులతో బహిరంగ విచారణ నిర్వహించాలన్నారు. రేడియల్ రోడ్డులో చిన్న, సన్నకారు రైతులు ఎక్కువగా ఉన్నారని, వారి భూములు పోవడంతో రైతులు ఆవేదన చెందుతున్నారు. ప్రభుత్వం రైతులతో మాట్లాడి నిర్వాసితులకు తగు న్యాయం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా సహాయకార్యదర్శి సత్యనారాయణరెడ్డి, మండల కార్యవర్గ సభ్యులు లింగంగౌడ్, శ్రీను, రైతులు శ్రీనివాస్ రెడ్డి, వెంకట్ రెడ్డి, శారదమ్మ, స్వరూప, సత్యనారాయణ రెడ్డి, పందరయ్య ఉన్నారు.

### వినాయక నిమజ్జనం ఏర్పాట్లను పరిశీలించిన అధికారులు

**చార్మినార్, సెప్టెంబరు 16 ప్రభాతవార్త :** బహదూర్‌పుర నియోజకవర్గం దూద్‌బౌలి డివిజన్ పరిధిలో ఉన్న శివాజీ మైదానం వద్ద వినాయకుని ప్రతిమల నిమజ్జనానికినిర్మిస్తున్న తాత్కాలిక కృత్రిమ కొలనను బుధవారం బహ దూర్‌పుర డిఎంసి అరుణ కుమారి పరిశీలించా రు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బహదూర్‌పుర నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి పులిపాటి రాజేష్ కుమార్ మాట్లాడుతూ దూద్‌బౌలి పరి సర ప్రాంతాలలో ఉన్న ఉందాబజార్, మహ రాజ్‌గంజ్, చందులాల్ బారాదరి, కామాటిపుర, బహదూర్‌పుర హౌసింగ్ బోర్డు కాలనీ, దేవిబాగ్, మురళీనగర్ బస్తీలకు చెందిన ప్రజలు గణేష్ ప్రతిమలను ఈ నెల 19వ తేదీన దూద్‌బౌలి శివాజీ గ్రౌండ్‌లో ఏర్పాటు చేసినతాత్కాలిక కృ త్రిమ కొలనులో నిమజ్జనం చేయవచ్చునని తెలి పారు. ప్రభుత్వం గణేష్ నవరాత్రి ఉత్సవాలకు అన్ని ఏర్పాట్లు చేసిందని ఆయన తెలియ జేశారు. కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.



పూడూరు మండలం సోమన్‌గుర్తిలో నాగభైరవ పూజలు చేస్తున్న మండల కాంగ్రెస్‌పార్టీ నాయకుడు రఘురాంరెడ్డి,తదితరులు

## సోమన్‌గుర్తిలో ఘనంగా ఋషిపంచమి వేడుకలు

**పూడూరు, సెప్టెంబరు 16, ప్రభాతవార్త :** పూడూరు మండలం పరిధిలోని సోమన్‌గుర్తి గ్రామంలో బుధవారం ఋషిపంచమి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.వినాయక చవితి తరువాతరోజు ఋషిపంచమి సందర్భంగా ప్రతిసంవత్సరం భక్తులు ఈవేడుకలను భక్తిశ్రద్ధలతో జరుపుకోవడం ఆనవాయితీగా వస్తోంది.మండల కాంగ్రెస్‌పార్టీ సీనియర్ నాయకుడు రఘురాంరెడ్డి ఆధ్వర్యంలో ఆయన వ్యవసాయ క్షేత్రంలో ఉన్న పుట్టవద్ద మట్టితో ఋషులను,నాగభైరవ విగ్రహాలను తయారుచేసి గతరెండు రోజులుగా ప్రత్యేకపూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా రఘురాంరెడ్డి మాట్లాడుతూ పూర్వం ఋషులనుంచి మనుషులు ఆధ్యాత్మిక భావాలను నేర్చుకున్నారని వివరించారు.ఒక్కోఋషికి ఓచరిత్ర ఉందని ,ఋషులు సమాజంలో గొప్పవారని,వారిని ప్రతిఒక్కరు పూజించాలన్నారు. భక్తిభావాలతో జరుపుకునే ఈ పూజలవల్ల సర్వం మానవాళి సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నట్లు వివరించారు.ఈ సందర్భంగా పూజా వేడుకల్లో పాల్గొన్న భక్తులకు రఘురాంరెడ్డి కుటుంబసభ్యులు ఇంటివద్ద అన్నదాన కార్యక్రమాలను నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బి రఘురాంరెడ్డి,రజినీకాంత్,గోవర్ధన్‌రెడ్డి,రాంచెంద్రయ్య,రాజేందర్‌రెడ్డి,నందుపంతులు తదితరులు పాల్గొన్నారు.

## కల్వకుర్తి ప్రజల సంపూర్ణ అంధత్వ నిర్మూలనే లక్ష్యం

**ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, టాస్క్ సిఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి**

**కడ్తాల్, సెప్టెంబరు 16, ప్రభాతవార్త :** కడ్తాల్ మండల కేంద్రంలో ఎంబీఏ గార్డెన్లో ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం ఆరు రోజుల్లో 5740, మంది శిబిరానికి వచ్చారు.3702 మందికి ఉచిత కంటి పరీక్షలు నిర్వహించి 2350, మందికి కంటి అద్దాలు పంపిణీ చేశారు. 154 మందికి కంటి శుక్లాల ఉచిత ఆపరేషన్లు చేయనున్నారు. ఆరవ రోజు కడ్తల్ మండల చుట్టుపక్కల గ్రామాలతో పాటు వివిధ మండలాల నుండి భారీఎత్తున ఈ శిబిరానికి వచ్చి కంటి పరీక్షకు సంబంధించిన పరీక్షలు చేయించుకున్నారు. ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, టాస్క్ సిఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి కంటివైద్య శిబిరాన్ని సందర్శించి వైద్య సేవలను పరిశీలించారు. అనంతరం సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లోని నిరుపేదలకు మెరుగైన వైద్య సేవలను అందించడమే తమ లక్ష్యమని తెలిపారు. ఈ శిబిరాలు ప్రజల స్పందనతో విజయవంత మవుతున్నాయని పేర్కొన్నారు. రెండవ రోజు 29 మందికి శుక్ల కంటి పరీక్షలు విజయవంతంగా నిర్వహించారు. సెప్టెంబర్ 19వరకు కంటి శుక్లాల ఆపరేషన్లు కొనసాగుతాయని వారన్నారు. కల్వకుర్తి నియోజకవర్గంలో ప్రజలకు అందుబాటులో ఉండి భవిష్యత్తులో విద్యా వైద్యంతో పాటు విద్యార్థుల ఉపాధి కోసం ఐక్యత ఫౌండేషన్ సహకారం ఉంటుందని రాఘవేందర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి దశరథ నాయక్ కాంగ్రెస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షులు పోతుగంటి శంకర్ వైస్ ఎంపీపీ బావండ్లపల్లి ఆనంద్, సర్పంచులు మాజీ సర్పంచులు మండల నాయకులు ఐక్యత ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కలను సాకారం చేసుకునే దిశగా తొలి అడుగు

**ఎంబిబిఎస్ సీటు సాధించిన విద్యార్థులు**

**కుల్కచర్ల, సెప్టెంబరు 16,ప్రభాతవార్త:** అనిష్ కుమార్ తన ప్రతిభతో ఎంబిబిఎస్ సీటు సాధించిన విద్యార్థి కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు.విద్యార్థి ప్రవేశం పొందడం తమ కుటుంబానికి గర్వకారణమని తెలిపారు.చిన్ననాటి నుండి వైద్యుడిగా ఎదగాలనే లక్ష్యంతో కష్టపడి చదివిన విద్యార్థి ఎంబిబిఎస్ సీటు సాధించి తన కలను సాకారం చేసుకునే దిశగా తొలి అడుగు వేశాడు. అనిష్ కుమార్ తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.

**కేశంపేట, సెప్టెంబరు 16 ప్రభాతవార్త:** కేశంపేట మండల పరిధిలోని లేమామిడి గ్రామానికి చెందిన దిద్దెల రఘుపతి-వరూధిని దంపతుల కుమారుడు దిద్దెల సంజయ్ ఎంబిబిఎస్ సీటు సాధించాడు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు, బంధువులు, గ్రామస్తులు సంజయ్‌ను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. కుటుంబ సభ్యులు, మాట్లాడుతూ చిన్ననాటి నుంచి చదువుపై ఆసక్తి కనబరుస్తూ కష్టపడి చదివిన సంజయ్ వైద్య విద్యలో సీటు సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో మంచి వైద్యుడిగా ఎదిగి, పుట్టి పెరిగిన గ్రామానికి సమాజానికి సేవ చేయాలని ఆకాంక్షి ంచారు.

## నీటి సమస్య పరిష్కారానికి కృషి

**సర్పంచ్ గడ్డం వెంకటయ్య**

**కుల్కచర్ల, సెప్టంబరు 16, ప్రభాతవార్త:** నీటి సమస్య పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్నమని సర్పంచ్ గడ్డం వెంకటయ్య సూచించారు. మండల పరిధిలోని పిరంపల్లి గ్రామ గేటు సమిపంలో తాగు నీటిసమస్య ఉందని గ్రహించి ట్యాంక్ ఏర్పాటుచేసి ప్రజలు బుధవారం స్తానిక నాయకులతో కలిసి ప్రారంభించారు.



తాగు నీటిని ప్రారంభిస్తున్న నేతలు

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామంలో తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసు కుంటామని పేర్కొన్నారు.ఈ కార్య క్రమంలో పంచాయతీ కార్యదర్శి రాఘవేందర్ రెడ్డి, ఫిల్డ్అసిస్టెటు వెంకటయ్య, సినియర్ నాయకులు రమేష్, మురళికృష్ణ, మొగులయ్య, నర్సింలు, శ్రీనువాస్, తదితరులు పాల్గొన్నారు.

# వినాయక నిమజ్జనాల కోసం పకడ్బందీ ఏర్పాట్లు

**-మూడుచింతలపల్లి మున్సిపల్ చైర్మన్ జాము రవి**
**-పాల్గొన్న పోలీసు,మున్సిపల్ సంబంధిత అధికారులు**

**శామీర్‌పేట, సెప్టెంబరు 16, ప్రభాతవార్త:** వినాయక నిమజ్జనాల కోసం చెరువుల వద్ద పకడ్బంధీగ ఏర్పాట్లు చేయాలని, ఎలాంటి ప్రమాదాలు జరకుండా తగు చర్యలు తీసుకోవాలని మూడుచింతలపల్లి మున్సిపల్ చైర్మన్ జాము రవి సూచించారు. బుధవారం మూడుచింతలపల్లి మున్సిపల్ పరిధిలో వినాయకుల నిమజ్జన ఏర్పాట్ల కోసం సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశంను ఏర్పాటు చేశారు. ఆ తరువాత ఉద్దెమర్రి, కొల్తూర్, లక్ష్మాపూర్ గ్రామాల్లోని పెద్ద చెరువులను చైర్మన్‌తో పాటు అధికారులు సందర్శించి వినాయకుల నిమజ్జన ఏర్పాట్ల కోసం పరిశీలించారు. ఈ సందర్భంగా చైర్మన్ జాము రవి మాట్లాడుతూ వినాయకుల నిమజ్జనం కార్యక్రమానికి ఎలాంటి ఆటంకాలు జరగకుండ ముందస్తుగా పకడ్బంధీగ అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. గ్రామాల్లోని వినాయక మండపాల నిర్వాహకులతోనూ అవగాహన సమావేశంను నిర్వహించారు. నిర్వాహకులు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండ చూడాలని, ఏర్పాట్లు జరగాలన్నారు. ప్రశాంతంగ, సజావుగా నిర్వహించటానికి ఏర్పాట్లు చేయాలన్నారు. భద్రతా చర్యలు, ట్రాఫిక్ నియంత్రణ, పారిశుద్యం నిర్వాహణ పలు ఏర్పాట్లు చేయాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో మూడుచింతలపల్లి మండల తహసీల్దార్ ఎండి గులాం ఇద్రీస్, మున్సిపల్ కమిషనర్ వెంకటగోపాల్, శామీర్‌పేట సిఐ కె.నర్సింహ్మారెడ్డి, జీనోమ్‌వ్యాలీ సిఐ జి.గురువయ్యగౌడ్, కౌన్సిలర్లు ర్యాకల నీరజ్‌గౌడ్, గిరిపల్లి రమేశ్, మెరుపాటి గోవర్ధన్‌రెడ్డి, బొమ్మలపల్లి మల్లేశ్‌యాదవ్, కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షులు దోసకాయల వెంకటేశం, నాయకులు శ్రీకాంత్‌రెడ్డి, భస్వారెడ్డి, మున్సిపల్ డిఈఈ, సంబంధిత అధికారులు అర్షద్‌అహ్మద్, రాజేశ్వర్‌రెడ్డి, మోహన్‌సింగ్, సిబ్బంది, నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.





మూడుచింతలపల్లి మున్సిపల్ పరిధిలోని చెరువుల వద్ద నిమజ్జనాల ఏర్పాట్లపై జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ జాము రవి, పాల్గొన్న తహసీల్దార్, సిఐలు, కమిషనర్, సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధుల దృశ్యం

# నాగారం అభివృద్ధిచేయడమే లక్ష్యం

**కీసర,సెప్టెంబరు16,ప్రభాతవార్త:** నాగారం డివిజన్‌లోని అన్ని కాలనీలను అభివృద్ధి చేయడమే లక్ష్యమని మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యదవ్ అన్నారు .బుధవారం నాగారం డివిజన్‌లో మౌళిక వసతుల అబివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం 5.11 కోట్ల నిధులు మంజూరు చేయగా ఆయన శంకుస్థాపనలు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాగారం డివిజన్‌లో మౌళికవసతుల అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని తెలిపారు.అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులతో ప్రజలకు ఎదురవుతున్న మురుగునీరు, వర్షపు నీటీ సమస్యలు పరిష్కారం కానున్నాయని పేర్కొన్నారు.డివిజన్ అభివృద్ధికి ప్రభుత్వం నిధులు మంజూరు చేయడంపై నాయకులు,కాలనీ వాసులు హర్షం వ్యక్తం చేశారు.



నాగారం కాలనీలలో పర్యటిస్తున్న జిల్లా అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్

అభివృద్ధి పనులకు సిఎం రేవంత్‌రెడ్డికి నిధులు మంజూరుకు కృషి చేసినందున వజ్రేష్ యాదవ్ కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్య క్రమంలో నాగారం డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏలసాని భూమయ్య యాదవ్,మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బండారి మల్లేష్ యాదవ్,మాజీ అధ్యక్షులు ముప్పు శ్రీనివాస్‌రెడ్డి,మాజీ కౌన్సిలర్లు మాదిరెడ్డి వెంకట్‌రెడ్డి,పంగ హరిబాబు,నాయకులు కౌకుట్ల జీవన్‌రెడ్డి,వంగేటి పర్వత్‌రెడ్డి,పరిగె మహిపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మండల రెవెన్యూ అధికారులకు వినతిపత్రం ఇస్తున్న నాయకులు

## పోలింగ్ కేంద్రం పెంచాలని తహసిల్దార్‌కు వినతి

**తలకొండపల్లి ,సెప్టెంబరు 16, ప్రభాతవార్త:** తలకొండపల్లి మండల పరిధిలోని వెల్జాల్ గ్రామంలో నూతనంగా పోలింగ్ కేంద్రంని ఏర్పాటు చేయాలని కోరుతూ బుధవారంనాడు గ్రామసర్పంచ్ వానరాశి రాములమ్మ ఆధ్వర్యంలో గ్రామస్తులు మండల తహసిల్దార్‌కు వినతిపత్రం ఇచ్చారు. వెల్జాల్ గ్రామంలోని పోలింగ్‌కేంద్రంలో ఇతర గ్రామపంచాయతీల ఓటర్లతో కలిసి పోలింగ్‌కేంద్రం ఉందని, వెంకటాపూర్ గ్రామపంచాయతీలోని 44వ పోలింగ్ కేంద్రంలో వెల్జాల్ గ్రామపంచాయతీకి చెందిన చెన్నంపల్లి ఇస్రాయపల్లి గ్రామాల ఓటర్లు ఉన్నారని, మాదాయ పల్లి గ్రామంలోని 47వ పోలింగ్ కేంద్రంలో వెల్జాల్ గ్రామపంచాయతీకి చెందిన ఓటర్లు ఉన్నారని వీటన్నిటిని సరి చేసేందుకు అదనంగా పోలింగ్‌కేంద్రం ఏర్పాటుచేసి ఏ గ్రామ పంచాయతీ ఓటర్లు అదే గ్రామపంచాయతీ పోలింగ్ కేంద్రంలో ఉండే విధంగా చూడాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వానరాశి రాములమ్మ, ఉప సర్పంచ్ విజయలక్ష్మి ్మ, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

## నాగర్ కర్నూల్ ఎంపిని కలిసిన కాంగ్రెస్ నాయకులు

**తలకొండపల్లి ,సెప్టెంబరు 16, ప్రభాతవార్త:** తలకొండపల్లి మండలానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు బుధవారం నాడు నాగర్కర్నూల్ పార్లమెంట్ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ ఎంపిల ఫోరం కన్వీనర్ డాక్టర్ మల్లురవిని కలిశారు. హైదరాబాదులోని ఆయన స్వగృహంలో కలిసి పుష్పగుచ్చం అందించారు. ఈ సందర్భంగా మండలంలో పలువిషయాలపై ఎంపిదృష్టికి తీసుకొచ్చారు. ఈ కార్య క్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు డేవిడ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఇంద్రకంటి శివకుమార్ గౌడ, తదితరులు ఉన్నారు.



ఎంపీ మల్లు రవిని కలిసిన గట్టుప్పలపల్లి గ్రామస్తులు

## మృతుని కుటుంబానికి పలువురి ఆర్థిక సాయం

**తలకొండపల్లి ,సెప్టెంబరు 16, ప్రభాతవార్త:** తలకొండపల్లి మండల పరిధిలోని వెల్జాల్ గ్రామానికి చెందిన కూరాకుల రాఘవేందర్ వినాయక మండపంలో ప్రమాదవశాత్తు మృతి చెందారు. మృతుని కుటుంబ సభ్యులను బుధవారంనాడు కాంగ్రెస్‌నాయకులు పరామర్శించారు. చిన్న వయసులో రాఘవేందర్ ప్రమాదవశాత్తుమృతి చెందడం కుటుంబానికి తీరని లోటని సందర్భంగా వారు తెలిపారు. మృతుని చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం మృతుని కుటుంబ సభ్యులకు వ్యక్తిగతంగా 25500రూపాయల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీనివాస మూర్తి అంబాజీ , అజీజ్ వెంకట్ రెడ్డి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

**శివ మారుతి గీతా అయ్యప్ప మందిరంలో**

## భాద్రపద మాస ప్రత్యేక పూజలు

**షాద్‌నగర్, సెప్టెంబరు 16, ప్రభాతవార్త :** షాద్‌నగర్ శివ మారుతి గీతా అయ్యప్ప మందిరంలో భాద్రపద మాసం సం మొదటి బుధవారం పురస్కరించుకొని గణపతికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు అర్చనలు నిర్వహించి స్వామివారిని భక్తులు దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో జమాల్పూర్ చందు సంతోషిబాయి ను శాలువాతో ఘనంగా సన్మానించి అర్చన అభిషేకం నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు లష్కర్ ఆంజనేయులు, అంతటి కోటి లింగం గౌడ్ , వర్ష లేడీస్ కార్నర్ ప్రొప్రైటర్ కట్టా శ్రీనివాస్,సాయి మిత్ర యూత్ అసోసియేషన్ అధ్యక్షులు మలగారి సత్యనారాయణ, మాజీ కోఆప్షన్ నెంబర్ ఒగ్గు కిషోర్, గంధం ఆనంద్ కుమార్, యంసాని శ్రీనివాస్,ఆలయ మేనేజర్ రాజగోపాల్, అర్చకులు సంతోష్ కుమార్, రవి శర్మ,సునీల్, కిరణ్ శర్మ,గణేష్,శివ,మహిళలు,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఫలించిన క్రిస్టియన్‌కాలనీ వాసుల కల

**షాద్‌నగర్, సెప్టెంబరు 16, ప్రభాతవార్త :** ఆర్డీవో, ఎంఆర్ఓ, రిజిష్టర్ లకు ఇచ్చిన పిర్యాదు పై స్పందించిన కలెక్టర్ ప్రోహిబిషన్ ప్రాపర్టీ (నిషేధిత భూముల ) నుండి తొలగించిన కలెక్టర్ సెక్షన్ 22లో నిషేధిత భూముల జాబితాలో చేర్చిన షాద్ నగర్ టౌన్ క్రిస్టియన్ కాలనీ సర్వే నెంబర్ 185 జాబితలో చేర్చబడింది . అప్పటి నుండి రిజిస్ట్రేషన్‌లు నిలుపుదల చేసినారు . అప్పటి నుండి కాలనీవాసులు కొనుగోలు అమ్మకందారులు మరియు విద్యార్థిని విద్యార్థులు చదువులోన్ నిమిత్తం ఇబ్బంది పడుతున్నారు. ఇట్టి విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన స్థానిక క్రిస్టియన్ కాలనీ కౌన్సిలర్ ఒగ్గు జయలక్ష్మి ్మ కిశోర్ తన వినతి పత్రంలో షాద్‌నగర్ టౌన్‌లో అప్పట్లోనే 1970లే అవుట్ కాబడినది అని 3 అధికార లేఅవుట్ లు ఉన్నాయి అని ,గ్రామ పంచాయతి మరియు మున్సిపల్ పర్మిషన్‌లు తీసుకోని గృహ నిర్మాణలు చేపట్టారు. ఎంతోమంది బ్యాంకుల ద్వారా రుణాలు కూడా పొందారు అని, ఆర్డీవో మరియు సంబంధిత అధికారుల దృష్టికి తీసుకొని వెళ్లగా సంబంధిత అధికారులు కలెక్టర్ దృష్టికి తీసుకోని వెళ్లగా ఇట్టి విషయం ప్రభుత్వ భూమిగా పేర్కొన్న సర్వేనెంబర్ 185 పట్టా భూమిగా



ఆర్డీవోకు ఫిర్యాదు చేస్తున్న కౌన్సిలర్

ఇస్తూ నిషేధిత భూముల జాబితాలో నుండి తొలగించి ఆదేశాలు జారీ చేసారు. ఇలాంటి నాయకులు కాలనీ వాసులకి వచ్చిన సమస్యల పై ఎప్పటికప్పుడు అధికారుల దృష్టికి తీసుకోని కాలనీ వాసులకి నిత్యం అందుబాటులో ఉండే నాయకులని ప్రజలు గుండెల్లో పెట్టుకుంటారు అనేది మొన్న జరిగిన మున్సిపాలిటీ ఎన్నికలు నిదర్శనం. అలాగే క్రిస్టియన్ కాలనీ వాసులు ఎంతో సంతోషం వ్యక్తం చేసారు .స్థానిక కౌన్సిలర్ ఒగ్గు జయలక్ష్మి ్మ కిషోర్‌కు

## రూ.640 కోట్లతో తహసీల్దార్ కార్యాలయాల నిర్మాణం

**షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అసెంబ్లీలో విజ్ఞప్తి**

**షాద్‌నగర్, సెప్టెంబరు 16, ప్రభాతవార్త :** తెలంగాణ శాసనసభ సమావేశాల్లో తహసీల్దార్ కార్యాలయాల భవనాల అంశం రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ ప్రశ్నోత్తరాల సమయంలో చర్చకు వచ్చింది. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అడిగిన ప్రశ్నలకు రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సమాధానమిస్తూ.. రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో తహసీల్దార్ కార్యాలయాలు అద్దె భవనాల్లో కొనసాగుతున్నాయని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం రూ.640 కోట్లతో కొత్త తహసీల్దార్ కార్యాలయ భవనాల నిర్మాణానికి చర్యలు చేపట్టినట్లు వెల్లడించారు. ఇప్పటికే అవసరమైన ప్రాంతాల్లో కార్యాలయాల నిర్మాణానికి టెండర్లు పిలిచామని, అవసరమైన చోట్ల తహసీల్దార్, ఆర్డీఓ కార్యాలయాలకు నూతన భవనాలను నిర్మిస్తామని స్పష్టం చేశారు. ఆదిలాబాద్‌లో నిర్మాణంలో ఉన్న కార్యాలయ భవనాన్ని త్వరగా పూర్తి చేసి ప్రారంభిస్తామని మంత్రి తెలిపారు.

**షాద్‌నగర్ నియోజకవర్గ రెవెన్యూ కార్యాలయాలకు సొంత భవనాలు మంజూరు చేయాలి**

పరిపాలనా సౌలభ్యం కోసం గత ప్రభుత్వ హయాంలో కొత్త మండలాలను ఏర్పాటు చేసినప్పటికీ, అనేక మండలాల్లో ఇప్పటికీ రెవెన్యూ కార్యాలయాలకు సొంత భవనాలు లేక అధికారులు, సిబ్బంది ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ శాసనసభలో తెలిపారు. కొత్తగా ఏర్పడిన మండలాల్లో అవసరమైన మౌలిక వసతులు కల్పించాలని కోరారు. ముఖ్యంగా జిల్లేడు చౌదరిగూడ మండలంలో తహసీల్దార్ కార్యాలయానికి సొంత భవనం లేకపోవడంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయని, అక్కడ నూతన తహసీల్దార్ కార్యాలయ భవనాన్ని మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.అలాగే ఫరూఖ్‌నగర్ తహసీల్దార్ కార్యాలయ భవనం శిథిలావస్థకు చేరుకుందని, దాని స్థానంలో నూతన భవనం మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. లింగారెడ్డిగూడ గ్రామంలో సెరికల్చర్ శాఖకు చెందిన భవనంలో కొనసాగుతున్న ఆర్డీఓ కార్యాలయానికి కూడా సొంత భవనం నిర్మించేందుకు నిధులు మంజూరు చేయాలని కోరారు. షాద్‌నగర్ నియోజకవర్గం నుంచి రాష్ట్ర ప్రభుత్వానికి పెద్ద ఎత్తున రెవెన్యూ సమకూరుతోందని వీర్లపల్లి శంకర్ పేర్కొన్నారు. నియోజకవర్గంలో పెరుగుతున్న పరిపాలనా అవసరాలకు అనుగుణంగా రెవెన్యూ శాఖ కార్యాలయాలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ఇప్పటికే నందిగామ తహసీల్దార్ కార్యాలయ భవన నిర్మాణానికి రూ.2.25 కోట్ల నిధులు మంజూరు కావడం పట్ల ఎమ్మెల్యే హర్షం వ్యక్తం చేశారు.

## నిరుపేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

**కొత్తూరు, సెప్టెంబరు 16, ప్రభాతవార్త :** నిరుపేద కుటుంబాలకు అండగా నిలిచి, ప్రతి ఒక్కరికీ కడుపునిండా అన్నం అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎల్లారం శేఖర్‌రెడ్డి, సిద్ధాపూర్ సర్పంచ్ బాసు నాయక్ అన్నారు.బుధవారం కొత్తూరు మండలం సిద్ధాపూర్ గ్రామంలో అర్హులైన లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను సర్పంచ్ బాసు నాయక్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాల ప్రయోజనాలను దశలవారీగా అందిస్తున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేతృత్వంలో ప్రజలకు ఇచ్చిన హామీల అమలుకు ప్రభుత్వం కృషి చేస్తోందని, ఆరు గ్యారెంటీల అమలుతో పేద, మధ్యతరగతి కుటుంబాలకు భరోసా కల్పిస్తున్నామని పేర్కొన్నారు. స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా అర్హులైన కుటుంబాలకు ప్రభుత్వ రేషన్ సరుకులు మరింత సులభంగా అందనున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ దొబ్బల యాదయ్య, పంచాయతీ కార్యదర్శి మంద కుమార్, వార్డు సభ్యులు కొమరబండ స్రవంతి మైపాల్, వద్దే నందు, ఎండి ఖయ్యూం ఖాన్, దొబ్బల అనిత, వెంకట్ నాయక్, కిషన్ నాయక్, గుండమోని నరసింహ, జీపీఓ రాజు, మాజీ ఎంపీటీసీ రాశుల జంగయ్య, రేషన్ డీలర్ గుబ్బ మాణిక్యం, గుడి చైర్మన్ గుండమోని కుమార్తో పాటు గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.



లబ్ధిదారులకు స్మార్ట్ కార్డులు అందజేస్తున్న పలువురు నేతలు

## విద్యార్థులకు అల్పాహారం పంపిణీ

**జిల్లేడు చౌదరిగూడెం, సెప్టెంబరు 16, ప్రభాతవార్త:** జిల్లెడు చౌదరిగూడ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు బుదవారం పద్మారం మాజి ఎంపిటిసి మాణెయ్య అల్పహారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు తమ తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చాలని అన్నారు. ఉపాధ్యాయులు చెప్పిన పాఠాలను శ్రద్ధగ విని మంచి మార్కులు తెచ్చుకోవాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య అందుతుందని ఆయన పెర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.



విద్యార్థులకు అల్పాహారం అందజేస్తున్న మాజి ఎంపిటిసి మాణెయ్య

# ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు



ఉపాధ్యాయులను సన్మానిస్తున్న యూత్ అసోసియేషన్ సభ్యులు

**పి ఈ డి శ్రీనివాస్‌ను అభినందించిన జ్యోతి అసోసియేషన్**

**యాచారం,సెప్టంబరు 16, ప్రభాతవార్త:** జ్యోతి ఎడ్యుకేటెడ్ యూత్ అసోసియేషన్ అధ్యక్షులు నూకం కృష్ణ ఆధ్వర్యంలో జిల్లా స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత పి ఈ డి శ్రీనివాస్‌కు అభినందనలు తెలుపుతూ పూలమాల గుచ్చ అందజేసి ఘనంగా సన్మానించారు. యాచారం మండలపరిధిలోని నంది వనపర్తి గ్రామంలోని ప్రభుత్వఉన్నత పాఠశాలలో పనిచేస్తు అలాగే మండలస్థాయి క్రీడా పోటీలలో అద్భుత ప్రతిభకనబరిచి ప్రథమ బహుమతులు సాధించిన మన నందివనపర్తి విద్యార్థులను కూడా అభినందించడం జరిగింది.17 వాలీబాల్ బాలురు - ప్రథమ బహుమతి ..14 వాలీబాల్ బాలురు - ప్రథమ బహుమతి, 14 కబడ్డీ బాలురు - ప్రథమ బహు మతి విజయం సాధించిన విద్యార్థులకు నోట్‌బుక్స్, పెన్ను లు అందజేసి వారిప్రతిభను ప్రోత్సహించడం జరిగింది. జిల్లా స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు శ్రీనివాస్‌కి రావ డం మన నందివనపర్తి ఉన్నత పాఠశాలకు, మన గ్రామానికి ఎంతో గర్వకారణం అన్నారు. విద్య, క్రీడలు, యువత అబి.వృద్ధి కోసం జ్యోతి ఎడ్యుకేటెడ్ యూత్ అసోసియేషన్ ఎల్లప్పుడూ తనవంతు ప్రోత్సాహాన్ని అందిస్తూనే ఉంటుంది అన్నారు. నందివనపర్తి అంటే క్రీడా ప్రతిభకు నిలయం అన్నారు. మన విద్యార్థుల విజయమేమన గ్రామజ్యోతి ఎడ్యుకేటెడ్ యూత్‌అసోసియేషన్,నందివనపర్తి గుర్తు అన్నారు.



మూడుచింతలపల్లి మున్సిపాల్టీ కేంద్రంలోని రైతువేదిక వద్ద మున్సిపాల్టీ స్థాయిలో ఉత్తమ ఉపాద్యాయులను సన్మానించి మున్సిపల్ చైర్మన్ జాము రవి, పాల్గొన్న కమిషనర్ వెంకటగోపాల్, ఉపాద్యాయుల దృశ్యం

**రెండు మండలాల్లో ఉత్తమ ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానం**

**శామీర్‌పేట, సెప్టెంబరు 16, ప్రభాతవార్త:** మూడుచింతలపల్లి, శామీర్‌పేట మండలాల్లో ఉత్తమ ఉపాధ్యాయులకు ఘనంగా సన్మాన కార్యక్రమాలు జరిగాయి. రెండు మున్సిపాల్టీలు, (రెండు మండలాల్లో) ఆయా మండలాల ఎంఇఓల ఆధ్వర్యంలో ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మాన కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. మూడుచింతలపల్లి (మండల) మున్సిపాల్టీ కేంద్రంలోని రైతువేదిక వద్ద మండలస్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయులు-2026గా ఎంపికైన వారిని మున్సిపల్ చైర్మన్ జాము రవి సన్మానించి సత్కరించి పురస్కారాలను అందజేశారు. విద్యార్థుల భవిష్యత్‌ను తీర్చిద్దిడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని చైర్మన్ జాము రవి అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకటగోపాల్, కౌన్సిలర్లు కొల్లాస్ రాజు, గిరిపల్లి రమేశ్, గొంది శ్రీవాణి, చిన్నలచ్చ సరిత, పెద్దిరెడ్డి శ్రీలత, మండల విద్యాధికారిణి భాగ్యమణి, మండలంలోని వివిధపాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



శామీర్‌పేట మండల స్థాయిలో ఎంపికైన ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించిన అలియాబాద్ మున్సిపల్ చైర్మన్ కె.శిరీషకృష్ణారెడ్డి,జిల్లా ఆర్టీఏ మెంబర్ బి.జైపాల్‌రెడ్డి, తదితరుల దృశ్యం

**ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానాలు**

**..చైర్మన్ కె.శిరీషకృష్ణారెడ్డి**

శామీర్‌పేట మండలస్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన వారిని అలియాబాద్ మున్సిపల్ చైర్మన్ కె.శిరీషకృష్ణారెడ్డి, జిల్లా ఆర్టీఏ మెంబర్ బి.జైపాల్‌రెడ్డి ఉపాధ్యాయులను సన్మానించారు. శామీర్‌పేట మండలంలో 15మందిని ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన వారిని ఘనంగా వారు సన్మానించి సత్కరించారు. జిల్లా స్థాయిలో మండలం నుంచి ఎంపికైన వారిని కూడ సన్మానించి సత్కరించారు. మండలం నుంచి జిల్లాకు ఎంపికైన వారిని జెతాధర ఎడ్యుకేషన్ సొసైటీవారు సన్మానించారు. శామీర్‌పేట ఎంఇఓ కమలాకర్, పలువురు ఉపాధ్యాయ సంఘ నాయకులు ఆర్.వెంకట్రామ్‌రెడ్డి, పి.రాజు, పి.తిరుమలేశ్, యు.కుమార్, డి.మహేశ్, ఎం.గోపాల్, సురేందర్, నాంచారయ్య, పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**గురువులు సమాజానికి దిశానిర్దేశం చేసే మార్గదర్శకులు**

**కొత్తూరు, సెప్టెంబరు 16, ప్రభాతవార్త:** ఉపాధ్యాయుల సేవలు సమాజ నిర్మాణానికి ఎంతో కీలకంవిద్యార్థులను బాధ్యతాయుత పౌరులుగా తీర్చిదిద్దడంలో గురువుల పాత్ర అపూర్వమని పలువురు పేర్కొన్నారు. కొత్తూరు మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు బుధవారం కొత్తూరు జడ్‌పీహెచ్‌ఎస్ పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. మండల విద్యాధికారి వెంకట్రామ్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యా యులు పాల్గొన్నారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా మండల తహసీల్దార్ ముంతాజ్ బేగం, మున్సిపల్ కమిషనర్ సహితి రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ. ఉపాధ్యాయులు కేవలం విద్యను బోధించే వారే కాకుండా, సమాజానికి దిశానిర్దేశం చేసే మార్గదర్శకులని పేర్కొన్నారు. విద్యార్థుల్లో జ్ఞానం, క్రమశిక్షణ, నైతిక విలువలు, సామాజిక బాధ్యతలను పెంపొందించడంలో గురువుల పాత్ర ఎంతో గొప్పదన్నారు. భవిష్యత్ తరాలను జ్ఞానవంతులుగా, బాధ్యతాయుత పౌరులుగా తీర్చిదిద్దేందుకు ఉపాధ్యాయులు చేస్తున్న సేవలు అభినందనీయమని కొనియాడారు.అనంతరం ఉత్తమసేవలు అందిస్తున్న ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించి, వారి సేవలను ప్రశంసించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు తమ అనుభవాలను పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో జడ్‌పీహెచ్‌ఎస్ కొత్తూరు, పెంజర్ల, గూడూరు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయ సంఘాలు టిఎస్‌యూటిఎఫ్ రాఘుపాల్, పిఆర్‌టియూ మండల అధ్యక్షులు దామోదర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి పాషం సత్యం, టిఎస్‌యూటిఎఫ్ కొత్తూరు మండల అధ్యక్షులు గౌరయ్య, ప్రధాన కార్యదర్శి జి.పి. ప్రిన్స్ తదితరులు పాల్గొని ఉపాధ్యాయులకు ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.



ఉపాధ్యాయులను సన్మానిస్తున్న మండల విద్యాశాఖ అధికారులు,ఉపాధ్యాయులు,సంఘాల నాయకులు

## విద్యార్థుల భవిష్యత్తుకు బలమైన పునాది

**బంట్వారం, సెప్టెంబరు 16, ప్రభాతవార్త:** బంట్వారం మండల కేంద్రంలోని విద్యావనరుల కేంద్రంలో మండల విద్యాధికారి సుధాకర్ ఆధ్వర్యంలో ఉత్తమ ఉపాధ్యాయులకు బుధవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎంపికయినా ఉపాధ్యాయులకు ఎంపీడీఓ రాములు, విద్యాధికారి సుధాకర్, గ్రామ సర్పంచ్ మల్లేశం ఉపాధ్యాయ సంఘాల నాయకులు శాలువా, పూలమాలలతొ ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థి భవిష్యత్తు ఉపాధ్యాయులు తీర్చి దిద్దుతారని, విద్యార్థుల భవిష్యత్తు ఉపాధ్యాయుల చేతిలో ఉంటుందని వారిని సరైన మార్గంలో నడిపించే మార్గ దర్శకులు ఉపాధ్యాయులని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ నాగరాజ్, మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ బ్యూలా, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వసంత కుమారి, ఉపాధ్యాయులు తుకారం పాల్గొన్నారు. , కేజీబీవీ ఎస్ఓ శైలజా రెడ్డి, పాల్గొన్నారు.

